



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ఢిల్లీలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

- ఎంపీలతో మంత్రి భేటీ
- నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

- వివరాలు 5 లో..



అమెరికాతో వాణిజ్య ఒప్పందం

## చారిత్రాత్మక మైలురాయి!

**- ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): భారత్-అమెరికాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అంటూ ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. అమెరికాతో చారిత్రక వాణిజ్య ఒప్పందం చేసుకోవటంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి అభినందించారు. సుంకాలను 18% శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందన్నారు. దూరదృష్టితో కూడిన ఈ నిర్ణయం నిరంతర ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు. భారత ఎగుమతుల్లో పోటీ తత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందని సీఎం పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం ఏపీ సహా దేశ యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో

## భారత్‌కు గొప్ప విజయం

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): అమెరికా సుంకాలను 25% నుండి 18%కి తగ్గించడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సాధించిన పెద్ద విజయంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఇది దూరదృష్టి గల నాయకత్వంతో సాధించిన కీలక ముందడుగు. భారతదేశ ఎగుమతులు, తయారీకి భారీ ఊతమిచ్చే నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ సముద్ర ఆహార ఎగుమతులు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ ఎగుమతులు, తయారీ కేంద్రాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది, అదే సమయంలో భారతదేశం-అమెరికా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. ఈ కీలక ఒప్పందాన్ని సాధించిన చర్చల బృందాలు, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, రెండు దేశాల నాయకత్వాలకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి..

# సూత్రధారులెవరో తేలాలి!


### విచారణ కమిటీ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం



- టెండర్ నిబంధనల సడలింపుతో అక్రమాలకు గేట్లు తెరిచారు
- తప్పు జరుగుతోందని తెలిసినా మౌనంగా నాటి ప్రభుత్వ పెద్దలు
- నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు
- తిరుమల పవిత్రతను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం
- అజెండా అంశాలు పక్కనబెట్టి సిట్ నివేదికపై క్యాబినెట్‌లో సుదీర్ఘ చర్చ
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

3

*సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం, సిట్ నివేదికపై సుదీర్ఘంగా చర్చించారు. నెయ్యి కల్తీలో పాత్రధారుల వరకే సిట్ నివేదిక పరిమితమయిందని మంత్రివర్గం అభిప్రాయపడింది. అసలు సూత్రధారులెవరో తేల్చాలని మంత్రివర్గం నిర్ణయించింది. సిట్ చార్జిషీట్, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో అసలు సూత్రధారులెవరో పేర్కొనలేదు. దీనిని నిగ్గు తేల్చే బాధ్యతను కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.*



## అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఏపీ

- వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం
- త్వరలోనే రాష్ట్రమంతటా శిక్షణా తరగతులు
- ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ
- లంబసింగిలో కుంకుమ పువ్వు సాగుకు ప్రణాళికలు
- వ్యవసాయం, అనుబంధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- వివరాలు 2 లో..



## లాభాల బాటలో విశాఖ ఉక్కు!

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏడాదిలో అనూహ్య ప్రగతి
- 94 శాతానికి చేరిన ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్
- స్టీల్ ప్లాంట్ పురోగతిని సమీక్షించిన సీఎం చంద్రబాబు

- వివరాలు 2 లో..

అమెరికా టారిఫ్‌ల తగ్గింపు

## ఏపీ ఆక్వా రంగానికి శుభవార్త



6

- 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం
- ఫ్రోజెన్ ష్రింప్ సహా ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం
- యూరోప్, చైనా, వియత్నాం, రష్యా, యూకే వంటి అమెరికేతర మార్కెట్లకు స్థిరంగా కొనసాగుతున్న ఎగుమతులు
- రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్న

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు

- హాజరైన కేశినేని, వేమిరెడ్డి, తెన్నేటి, మాగుంట, బైరెడ్డి
- తొలిసారి సభకు వచ్చిన వారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన ఓం బిర్లా

6



## ఎన్నికలు ఎప్పుడైనా కూటమిదే ప్రభంజనం

- ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే తేటతెల్లం
- కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు జనం జేజేలు
- సీఎం చంద్రబాబు పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం

- వివరాలు 8 లో..

# అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఏపీ



- వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం
- త్వరలోనే రాష్ట్రమంతటా శిక్షణా తరగతులు
- ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ
- లంబసింగిలో కుంకుమ పువ్వు సాగుకు ప్రణాళికలు
- వ్యవసాయం, అనుబంధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ఏపీని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు.. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. దీనిని సమర్థవంతగా అమలు చేస్తూ... 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, అనుబంధ శాఖలపై అధికారులతో సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయం కల్పించాలన్నారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు ప్రకృతి సాగు చేయడం ద్వారా వచ్చే ఫలితాలను స్వయంగా తెలుసుకునేలా చేయాలన్నారు. ప్రకృతి సాగుకు సంబంధించి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటివి ఈ ఏడాది ఏప్రిల్ కల్లా వచ్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే జూన్ నాటికి రాష్ట్రమంతటా పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతటా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సీఎం చెప్పారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో ఏపీ వ్యవసాయ ఉత్పత్తుల వాటా అధికంగా ఉండేలా చూడాలన్నారు.

## ఎల్‌నినో ఎదుర్కొనేలా ప్రణాళికలు

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని... వర్షాభావ పరిస్థితులు నెలకొనే ప్రాంతాల్లో సంప్రదాయ పంటల స్థానంలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. రాయలసీమలో ఒకప్పుడు నీటి సమస్య ఉండేది... సమర్థ నీటి నిర్వహణతో ఈ ఏడాది ఆ సమస్యను తీర్చాం... అన్ని రిజర్వాయర్లు నింపడంతో సాగునీటికి లోటు లేకుండా చేశామన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం నేపథ్యంలో రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా..., అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు.

## ఇకపై ఆక్వా సాగు నమోదు తప్పనిసరి

ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కల్టివేషన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్... ఇలా అన్ని అంశాలు అంతర్జాతీయ స్థాయిలో కోకో సిటీలో ఉండాలన్నారు. మామిడి, కోకో, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో అంతర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని... రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నప్పటికీ... ఎగుమతుల విషయంలో వెనకబడ్డామని, ఎగుమతులపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పీపీపీ విధానంలో లంబసింగిలో పెద్దఎత్తున కుంకుమపువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆక్వా సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్ట్‌ను రైతులకే ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

## పంటల ప్రాముఖ్యత తెలిసేలా ఫెస్టివల్స్

కుప్పంలో ఫ్లవర్ ఫెస్టివల్ నిర్వహించినట్టే మన పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పలు ఫెస్టివల్స్ నిర్వహణకు ఆలోచన చేయాలని, దీంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విస్తృతం అవుతుందన్నారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి మన వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైల్ బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. హార్టీకల్చర్, ఆక్వాకు ఏపీ గమ్యస్థానంగా ఉందని... ఈ -పంట, శాటిలైట్ సమాచారం ద్వారా దిగుబడి అంచనా వేసి, అందుకు అనుగుణంగా మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫ్రూట్ కవర్లతో మామిడికి మంచి నాణ్యత-ధర వచ్చిందని, జామ, దానిమ్మ వంటి పండ్ల తోటలకు ఈ విధానాన్ని అనుసరించేలా చూడాలని సీఎం చెప్పారు. ఫుడ్ క్లస్టర్ల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థలు త్వరితగతిన నెలకొల్పేలా సంప్రదింపులు జరపాలన్నారు. త్వరలో మామిడి ప్రాసెసింగ్ యజమానులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు పరిష్కరిద్దామని సీఎం చెప్పారు.

## పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్

మార్కెట్ యార్డులు ఉన్నచోట రైతు బజార్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట రైతు బజార్లను ఆధునీకరించాలన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. సమీక్షలో డిజి రైతుబజార్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా కూరగాయలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే ఫార్మ్ మిషనరీ కోసం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను, కిసాన్ డ్రోన్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు తమకు అవసరమైన ట్రాక్టర్లు, డ్రోన్లు, గడ్డికోత మిషన్లు, పవర్ టిల్లర్లు, బేలర్లను బుక్ చేసుకుని సేవలు పొందవచ్చు. రాష్ట్రంలో మొత్తం 9,512 యంత్రపరికరాలను ఇందుకు సిద్ధంగా ఉంచారు. ఇకపై రైతులే నేరుగా ఈ -క్రాప్‌ను నమోదు చేసుకునే వెసులుబాటుపై వారికి అవగాహన కల్పించాలని, అలాగే వారి సందేహాలు నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# లాభాల బాటలో విశాఖ ఉక్కు!

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏడాదిలో అనూహ్య ప్రగతి
- 94 శాతానికి చేరిన ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్
- స్టీల్ ప్లాంట్ పురోగతిని సమీక్షించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ ఉక్కు మళ్లీ లాభాల బాట పట్టింది. ఏడాదిన్నరలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో రూ.54 కోట్ల లాభాన్ని ఆర్జించింది. సచివాలయంలో మంగళవారం విశాఖ ఉక్కు పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ మనీష్ రాజ్ గుప్తా, సీఎస్ కె.విజయానంద్ సహా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ముఖ్యమంత్రికి ప్లాంట్ సీఎండీ వివరించారు. 2024-25 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్‌ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని ముఖ్యమంత్రికి అధికారులు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్‌లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయగలిగామన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్ల లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్ కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యమయిందన్నారు.



### శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి..

# సూత్రధారులెవరో తేలాలి!

## విచారణ కమిటీ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించి సత్వరమే తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించేందుకు స్వల్పకాలిక విచారణ కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తన విచారణ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు చేసిందని రాష్ట్ర మంత్రివర్గం అభిప్రాయపడిందన్నారు. అసలు సూత్రధారులను కనుగొనే బాధ్యతను కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో సహచర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడారు. క్యాబినెట్ సమావేశంలో అజండా అంశాలను పక్కనబెట్టి మరీ తిరుమల లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యిలో జరిగిన కల్తీపై ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్పించిన నివేదికపై సమగ్రంగా చర్చించామన్నారు.

### ఎన్‌డీబీబీ నివేదిక ఆధారంగానే..

శ్రీవారి లడ్డూలో నెయ్యి కల్తీపై ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో అర్థం చేసుకోవాలి. గతంలో నెయ్యి నమూనాలను పరిశీలించిన NDDB-CALF ల్యాబ్ నివేదికలో పలు సస్పెక్టెడ్ అడల్ట్రెంట్స్ (కల్తీ పదార్థాలు) సోయాబీన్, సన్‌ఫ్లవర్, రేప్ సీడ్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్, పందికొవ్వు మొదలైనవి ఉన్నట్లు తేల్చిందన్నారు. ఈ నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పట్లో ప్రజా వేదికపై ఈ అంశాన్ని ప్రస్తావించారన్నారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా.. వద్దా?

తదనంతరం నెయ్యి కల్తీపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ పర్యవేక్షణలో ఏర్పాటైన సిట్ విచారణ జరిపి నివేదికను సమర్పించిందన్నారు. సిట్ నుండి ప్రభుత్వానికి రెండు పత్రాలు అందాయని, వాటిలో ఒకటి ఇప్పటికే కోర్టులో దాఖలుచేసిన చార్జ్‌షీట్ కాగా మరొకటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా పంపిన 11 పేజీల గోప్య నివేదిక అని తెలిపారు. చార్జ్‌షీట్‌ను కోర్టు అధికారికంగా పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే అది ప్రభుత్వానికి, సంబంధిత కక్షిదారులకు అందుబాటులోకి రానుందన్నారు.

### నిబంధనల సడలింపుతోనే..

క్యాబినెట్ ముందు ఈనివేదికను ఉంచి, అందులో పేర్కొన్న ప్రధాన అంశాలు, తేలిన లోపాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగిందన్నారు. ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం నెయ్యి సరఫరా టెండర్ నిబంధనల సడలింపు, నాణ్యత లోపాలు, తప్పుడు పత్రాల సమర్పణ వంటి తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నట్లు తేలిందన్నారు. సిట్ నివేదిక ప్రకారం.. 2019 తర్వాత టీటీడీ నెయ్యి కొనుగోలు విధానంలో అనవసరమైన సడలింపులు చేయడం ద్వారా నాణ్యతా లోపంతో సరఫరాలు జరగడానికి అవకాశం ఏర్పడిందన్నారు. టెండర్ నిబంధనల్లో రూ.250కోట్ల టర్నోవర్ నిబంధనను రూ.150 కోట్లకు తగ్గించడం, కనీస పాల సేకరణ అనుభవం లేకున్నా అర్హత కల్పించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా తీసుకున్నట్లు నివేదిక స్పష్టం చేసిందన్నారు. నెయ్యి సరఫరా నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. టెండర్‌లో పాల్గొన్న కొన్ని సంస్థలు తప్పుడు పత్రాలు సమర్పించి అర్హత పొందినట్లు స్పష్టమైందన్నారు. సుమారు రూ.58 లక్షల లీటర్ల వరకు కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు నివేదికలో వెల్లడించారన్నారు.

2022లో సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోలేదన్నారు. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని మండిపడ్డారు. టెండర్ నిబంధనల సడలింపు, నాణ్యత నియంత్రణలో వైఫల్యానికి ఏ.వి. ధర్మారెడ్డి(అప్పటి ఏఈఓ), అనిల్‌కుమార్ సింఘాల్ (అప్పటి ఈఓ), ఓ. బాలాజీ(ఎఫ్ఏ, సీఏఓ) వంటి సీనియర్ అధికారులు బాధ్యులుగా సిట్ నివేదికలో పేర్కొన్నారన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉన్నట్లేనని అభిప్రాయపడ్డారు. నివేదికలో పేర్కొన్న దోషులపై తగిన చట్టపరమైన, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు.



- టెండర్ నిబంధనల సడలింపుతో అక్రమాలకు గేట్లు తెరిచారు
- తప్పు జరుగుతోందని తెలిసినా మౌనంగా నాటి ప్రభుత్వ పెద్దలు
- నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు
- తిరుమల పవిత్రతను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం
- అజెండా అంశాలు పక్కనబెట్టి సిట్ నివేదికపై క్యాబినెట్‌లో సుదీర్ఘ చర్చ
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ఆసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులుజరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగ స్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటిలోపాలు పునరావృతం కాకుండా సంస్థాగత సంస్కరణలు, నాణ్యత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగాసమీక్షించడానికి ఒక స్వల్పకాలిక విచారణ కమిటీ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈకమిటీ నిర్ణీత కాలవ్యవధిలో విచారణ పూర్తిచేసి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. శ్రీవారు కొలువైన తిరుమల క్షేత పవిత్రత, భక్తుల విశ్వాసాలు ఏ విధంగానూ దెబ్బతినకూడదనేదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా, శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు.

### క్యాబినెట్‌లో సుదీర్ఘ చర్చ: మంత్రి పార్థసారథి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో కల్తీ నెయ్యి అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పవిత్రతను కాపాడటం, హిందూ భక్తుల విశ్వాసాన్ని రక్షించటం ప్రభుత్వ ధర్మమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. సిట్ నివేదికలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరగగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా మంత్రులందరూ తమ తమ అభిప్రాయాలను వివరించారన్నారు.



తిరుమల పవిత్రతను కాపాడేందుకు, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించిందని మంత్రి తెలిపారు.

### రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలు: మంత్రి నాదెండ్ల మనోహర్

కల్తీ నెయ్యిపై క్యాబినెట్ సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ అంశంపై సిట్ సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించామన్నారు. అసలైన నెయ్యి చుక్క కూడా లేకుండా పూర్తిగా రసాయనాలతో తయారుచేసిన కృత్రిమనెయ్యిని లడ్డూ ప్రసాదంలో వినియోగించినట్లు నివేదిక వెల్లడించిందని మంత్రి స్పష్టంచేశారు. ఇది తిరుమలతిరుపతి దేవస్థానం పవిత్రతకు తీవ్ర భంగం కలిగించే అంశమని ఆయన అన్నారు. క్యాబినెట్ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో సహా మంత్రులందరూ భక్తుల మనోభావాలను కాపాడే దిశగా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ, ప్రజల కు వాస్తవాలను పారదర్శకంగా తెలియజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమావేశా నికి అడ్వకేట్ జనరల్‌ని ఆహ్వానించి చట్టపరమైన సలహాలు తీసుకున్నామన్నారు. భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించాలనే దృఢసంకల్పాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తం చేశారన్నారు. గత ప్రభుత్వకాలంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంశాలను బయటపెట్టి, ప్రస్తుత ప్రభుత్వం నెయ్యినాణ్యతపై పలుమార్లు ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తూ పారదర్శకతతో



- (మిగతా వివరాలు 4లో)

చైతన్యరథం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం న్యూఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కిన ప్రాధాన్యత, వివిధ రంగాలకు కేటాయించిన నిధులు, కేంద్రం నుంచి అందనున్న ప్రోత్సాహకాలపై వీరు అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఏ విధంగా దోహదపడుతుందనే అంశంతో పాటు, పౌర విమానయాన రంగంలో రాష్ట్రానికి చేకూరే లబ్ధిని గురించి చర్చించారు.



# బడ్జెట్ కేటాయింపులపై

# ఆర్థికమంత్రి పయ్యావులతో మంత్రుల భేటీ





అమరావతి(చైతన్యరథం): 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు అండగా నిలుస్తూ, సకాలంలో పంట పొలాలకు నీరందించేందుకు జలవనరుల శాఖకు అవసరమైన నిధుల కేటాయింపులపై విస్తృతంగా చర్చలు జరిపారు.

ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్‌కుమార్, సెక్రటరీ రోనాల్డ్ రోజ్, జలవనరుల శాఖ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఇంజనీర్-ఇన్-చీఫ్ నరసింహ మూర్తి, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..**

ఆర్ అండ్ బీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల ప్రీ బడ్జెట్ అంచనాపై సంబంధిత శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మంగళవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో భేటీ అయ్యారు. తమ శాఖలకు నిధుల కేటాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణ బాబు, ఏపీ ఏడీసీఎల్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య,ఏపీ ఎస్ఎఫ్ఎల్ ఎండీ గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గొట్టిపాటి..**

బడ్జెట్ కూర్పుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు అవసరమైన నిధుల కేటాయింపులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ఉన్నతాధికారులు,ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ ప్రవీణ్ చంద్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో ప్రజావేదిక షెడ్యూల్

### నేటి నుంచి అర్జీల స్వీకరణలో పాల్గొనే నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రతిరోజూ ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుంది. ఈ నెల 4వ తేదీ బుధవారం నుంచి 26వ తేదీ వరకు అర్జీల స్వీకరణలో పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలను పార్టీ కార్యాలయం వెల్లడించింది. ప్రతి నియోజక వర్గంలో శుక్రవారం సంబంధిత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరుగుతు స్పందున ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి శుక్రవారం అర్జీల స్వీకరణ ఉండదు. ఈ నెల 8వ తేదీన కలెక్టర్లతో కాన్ఫరెన్స్, 15, 22వ తేదీల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు, 28వ తేదీన పేదల సేవలో - పింఛన్ల పంపిణీ కార్యక్రమం వల్ల ఆ రోజుల్లో సెలవు ఉం టుంది. ప్రజలు, పార్టీ కార్యకర్తలు గమనించాలని సూచించింది.

**నేటి నుంచి ప్రజావేదికలో పాల్గొనే నాయకులు**

04-02-2026 – మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఎస్.రాజశేఖర్

05-02-2026 – మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు

07-02-2026 – మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్‌బాబు

09-02-2026 – ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విజయ్‌కుమార్

10-02-2026 – పొలిట్‌బ్యూరో మెంబర్ రెడ్డి సుబ్రమణ్యం, ఏపీ బొందిలి వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డి.విక్రమ్‌సింగ్

11-02-2026 – పార్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కావలి ప్రతిభాభారతి, ఏపీ కల్చర్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి

12-02-2026 – గుంటూరు మేయర్ కోవెలమూడి నాని, ఏపీ నూర్ బాషా, దూదేకుల చైర్మన్ నాగుల్‌మీరా కాసునూరి

14-02-2026 – ఏపీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయకృష్ణ రంగారావు, మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

16-02-2026 – ఏపీ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ మంతెన రామరాజు, బెస్త సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన

17-02-2026 – విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, ఏపీ జంగం సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వి.చంద్రశేఖర్

18-02-2026 – ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ కృష్ణ బలిజ, పూసల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గంటా తిరుమల

19-02-2026 – టీటీడీ మెంబర్, పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ, ఏపీ కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు

21-02-2026 – ఏపీ సీవోబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు

23-02-2026 – పార్టీ సెంట్రల్ జనరల్ సెక్రటరీ కంభం పాటి రామ్మోహన్‌రావు, డీసీసీబీ చైర్మన్ శివల సూర్యనారాయణ

24-02-2026 – రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్

25-02-2026 – ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

26-02-2026 – ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నర్సింహయాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాశ్

(3వ పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటోందని వివరించారు. భవిష్యత్తులో ఎవరు తప్పుచేసినా వారిపై కఠినచర్యలు తప్పవని, శ్రీవారి పవిత్రతను కాపాడట మే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని క్యాబినెట్ ఏకాభిప్రాయంగా నిర్ణయించిందని ఆయన తెలిపారు.

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి..

# సూత్రధారులెవరో తేలాలి!

**పాలు లేకుండానే నెయ్యి: మంత్రి సత్యకుమార్ యాదవ్**

వైసీపీ పాలనలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో రూ.250కోట్ల మేర అవినీతి జరిగిందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. కల్తీకి పాల్పడడంద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాల్ని దెబ్బతీశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో జరిగిన



క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధిలతో కలిసి మీడియా సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు.

తిరుమల నెయ్యిలో కల్తీ జరిగింది కానీ, జంతుకొవ్వు కలవలేదని వైసీపీ వారంటున్నారన్నారు. కల్తీ జరిగిందని ఒప్పుకుంటున్నారంటే, దానిని వైసీపీ నేతలు సమర్థిస్తున్నారా అని మంత్రి ప్రశ్నించారు. కోట్లాది మంది భక్తులు ఆరాధించే ప్రత్యక్ష కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి నైవేద్యంగా సమర్పించే లడ్డులో కల్తీ జరిగిందని మీరు అంగీకరిస్తున్నారా? దాన్ని వైసీపీ నాయకత్వం సమర్థిస్తున్నదా.. సమాధానం చెప్పాల్సిందేనని మంత్రి సత్యకుమార్ డిమాండ్ చేశారు. పాలు లేకుండా కల్తీ నెయ్యి తయారు చేయించడం ద్వారా వైసీపీ వారు బరితెగించారన్నారు. జగన్ హయాంలో అన్యమతస్తులను తిరుమల తిరుపతి దేవస్థానంలో నియమించారన్నారు. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే, డిక్లరేషన్ ఇవ్వాలన్న నియమాన్ని కూడా ఉల్లంఘించారన్నారు. కల్తీ జరిగిందని వైసీపీ హయాంలో సీఎఫ్‌టీఆర్ఐ రిపోర్టు స్పష్టం చేసినా తుంగలో తొక్కారన్నారు. హిందూ ధర్మం మూలాల్ని దెబ్బతీసేలా ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించిందని మంత్రి దుయ్యబట్టారు. కాపాలనే తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా గత వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నేడు వాస్తవాలు బయటపడుతున్న క్రమంలో ఇది భక్తుల మనోభావాలతో ముడిపడిన అంశంగా కాకుండా, దీన్ని కూడా రాజకీయ అంశంలాగా చేసి, వితండవాదం చేస్తూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు " అని మంత్రి సత్యకుమార్ యాదవ్ విరుచుకుపడ్డారు.

కల్తీకి కారణమైన రసాయనాన్ని పరీక్షించాలని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చెప్పినా, అందుకు విరుద్ధంగా కావలసిన కంపెనీలకు కట్టబెట్టే ఉద్దేశంతో టెండర్ నిబంధనల్లో సడలింపులు ఇచ్చారు. దీని వెనుక దురుద్దేశం ఉందనే విషయం స్పష్టమవుతోంది. అన్ని తెలిసే ఉద్దేశపూర్వకంగా అవినీతికి పాల్పడి ఆలయ పవిత్రత కూడా దెబ్బ తీసే విధంగా వ్యవహరించారు. ఈ దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన కేఎంఎఫ్ సంస్థ రోజుకు కోటి లీటర్ల పాలను సేకరిస్తుంది. అటువంటి సంస్థను కూడా టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా చేశారు. ఎవరికీ తెలియని ఈ భోలే బాబా డైరీని దొడ్డిదారిలో తీసుకొచ్చారు. ఈ భోలే బాబా డైరీని తెచ్చిన అలీబాబా ఎవరో తెలియాల్సి ఉంది. సిట్ పంపించిన 11 పేజీల రిపోర్ట్‌పై క్యాబినెట్‌లో చాలా విస్తృతంగా చర్చ జరిగింది. ఏరకమైన చర్యలు తీసుకోవాలో చర్చించాం. ఏ స్థాయిలో వ్యక్తులున్నా ఉపేక్షించకూడదు. సప్లిమెంటరీ చార్జ్ షీట్ లో వచ్చే అంశాల బట్టి ఏవిధంగా ముందుకెళ్లాలో అన్న విషయాన్ని క్యాబినెట్‌లో చర్చించాం. కుట్రలు, కుతంత్రాలు, మోసాలు వైసీపీకి అలవాటైనవే కాబట్టి... ప్రజల ముందుకొచ్చి సమాధానం చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం





- ఎంపీలతో మంత్రి సమావేశం
- నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

ఢిల్లీ (చైతన్యరథం): ఢిల్లీ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు మంగళవారం విమానాశ్రయం వద్ద కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఎంపీలతో సమావేశమైన లోకేష్.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, కేటాయింపులపై దిశానిర్దేశం చేశారు. రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న మంత్రి నారా లోకేష్ బుధవారం ఉదయం పార్లమెంట్‌కు వెళ్లి పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు.













## రాయచోటిలో అభివృద్ధి కార్యక్రమాలు

- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- చెత్త సేకరణ ఆటోలను ప్రారంభం
- ఆదర్శ మున్సిపాలిటీకి కృషిచేయాలని పిలుపు

రాయచోటి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.రాయచోటి పురపాలకలో చెత్త సేకరణకు మంజూరైన ఆరు ఆటోలను పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు.పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూలనకు అధికారులు కృషి చేయాలన్నారు, రాయచోటిని పరిశుభ్ర పట్టణంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చి దిద్దేందుకు అధికారులు, నాయకులు అంతా కలిసి కృషిచేయాలని తెలిపారు. ప్రతి వార్డులో ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి అర్హులందరికీ అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రానున్న ఎన్నికలలోపు ప్రతి వార్డులో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి సమస్యలు 100 శాతం పరిష్కారం చేయాలని ఆదేశించారు.



## మంత్రి జనార్ధన్‌రెడ్డితో తైవాన్ కంపెనీ ప్రతినిధుల భేటీ



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని తైవాన్‌కు చెందిన లక్స్ షేర్ సంస్థ ప్రతినిధులు కలిశారు. రాష్ట్రంలో ఫైబర్ నెట్ రంగంలో సరికొత్త టెక్నాలజీ వినియోగం, కొత్త ఉత్పత్తుల గురించి మంత్రికి వివరించారు. ట్రిపుల్ ప్లే విత్ వైఫై, ఓటీటీ వంటి సేవల గురించి తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా స్థానికంగా దాదాపు 10 వేల మందికి పైగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వివరించారు. ఇప్ప టికే తిరుపతిలో ఎలక్ట్రానిక్ క్లస్టర్‌లో ఉత్పత్తి యూనిట్‌ను ఆ సంస్థ నెలకొల్పింది.

## నిరుద్యోగులకు జీఎస్టీ ఫైలింగ్‌పై శిక్షణ

- ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్‌తో ఒప్పందం
- స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ 'జీరో పావర్టీ పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్‌పార్టనర్‌షిప్) చొరవలో భాగంగా 'బంగారు కుటుంబం' పథకం కింద నిరుద్యోగ యువతకు ఉచిత జీఎస్టీ ఫైలింగ్ శిక్షణ అందించేందుకు స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ (ఙ్సాఫీ), ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ మధ్య మంగళవారం లైలా కాలేజ్ ఆడిటోరియం ఎదురుగా గల స్థానిక వెంకటేశ్వర కాలనీలో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ కార్యాలయంలో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా నిరుద్యోగ యువతను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిం చేందుకు ప్రతి ఏటా ఉచిత శిక్షణ ఇవ్వాలని టాక్స్ బార్ అసోసియేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు సమక్షంలో ఫౌండేషన్ సీఈఓ జె.విజయలక్ష్మి, ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు మాట్లాడుతూ జీఎస్టీ ఫైలింగ్‌లో ఒక నెలరోజుల ఉచిత శిక్షణ ఉంటుందని, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు లేదా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు.



శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు వివిధ వ్యాపార సంస్థలకు సంబంధించి నెలవారీ జీఎస్టీ రిటర్నులను ఫైల్ చేస్తూ స్వయం ఉపాధిని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ సెక్రటరీ సురేష్‌కుమార్, ట్రెజరర్ ఫణికుమార్, జీఎస్టీ ట్రైనర్ చక్రరమణ, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## అమెరికా టారిఫ్‌ల తగ్గింపు

# ఏపీ ఆక్వా రంగానికి శుభవార్త

- 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం
- ఫ్రోజెన్ ష్రింప్ సహా ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం
- యూరోప్, చైనా, వియత్నాం, రష్యా, యూకే వంటి అమెరికేతర మార్కెట్లకు స్థిరంగా కొనసాగుతున్న ఎగుమతులు
- రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్న

అమరావతి (చైతన్యరథం): అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడంవల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం 50-58 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడుతుందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని



తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో అర్థభాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్న స్థాయికి చేరుకునే అవకాశముందని చెప్పారు. ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలో లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 5-5.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 7-8 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ - 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు భారతీయ సముద్ర ఆహార ఎగుమతులు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయని, 2025-26 ప్రారంభంలో ష్రింప్ ఎగుమతుల్లో అమెరికేతర మార్కెట్ల వాటా సుమారు 57 శాతానికి చేరడం మార్కెట్ విభిన్నీకరణకు నిదర్శనమని అన్నారు. దేశంలో సముద్ర ఆహార ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ టారిఫ్ తగ్గింపు వరంగా మారుతుందని, ఎగుమతుల పునరుద్ధరణతో రాష్ట్రంలోని మత్స్య, ఆక్వా రంగాల్లో రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, స్థూల విలువ జోడింపు (జీవీఏ) కూడా మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఫీజుణూరా అంచనాల ప్రకారం 2025-26లో దేశవ్యాప్తంగా మొత్తం సముద్ర ఆహార ఎగుమతులు 14-15 లక్షల మెట్రిక్ టన్నులకు చేరే అవకాశముందని పేర్కొంటూ, మొత్తం మీద అమెరికా టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడం భారతీయ సముద్ర ఆహార ఎగుమతుల పునరుద్ధరణకు, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యరంగం స్థిరమైన అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని తెలిపారు.

## బీసీ హాస్టళ్ల మరమ్మతులకు మరో రూ.20 కోట్లు



- ఉత్తర్వులు జారీచేసిన కూటమి ప్రభుత్వం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.105 కోట్లు మంజూరు
- ఈ నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధి
- బీసీ బిడ్డలకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్యే లక్ష్యం
- నేడు సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖపై సమీక్ష
- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా బీసీ హాస్టళ్ల మరమ్మతులకు మరో రూ.20 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. రాజధాని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మరికొద్ది రోజుల్లో 2026-27 బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోతున్న పథకాలు, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు రాబట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26కు సంబంధించి రూ.20 కోట్ల మేర సాస్కి నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రంలో 238 హాస్టళ్లలో మరమ్మతులకు వినియోగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట రూ.60 కోట్ల సాస్కి నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ రూ.25 కోట్లను హాస్టళ్ల మరమ్మతుల కోసం విడుదల చేశామని, ఇలా ఏడాదిలో రూ.105 కోట్లను హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి వెచ్చించామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ రుచికరంగా అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కుక్‌లు, కమాటీలను నియమించామన్నారు. సన్న బియ్యంతో బీసీ బిడ్డలకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నేడు సీఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం**

రాబోయే బడ్జెట్ నేపథ్యంలో సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో పథకాల అమలు, అభివృద్ధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో బీసీల అభ్యున్నతికి అవసరమైన నిధులు రాబట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజుల సమయం ఉందని, ఈ ఏడాది నిధుల విడుదల విషయమై సీఎం చంద్రబాబుకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి అమలు చేసిన పథకాలను, బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారంపై ప్రజల్లో ఆందోళన వద్దు

- అటవీ శాఖ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు
- బోన్లు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లతో అప్రమత్తం
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం క్యాబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ ఈ విషయమై జిల్లా అటవీశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని దుర్గేష్ ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పెద్ద పులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని తెలిపారు. త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు ప్రజలకు భరోసానిచ్చారు.

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు

- హాజరైన కేశినేని, వేమిరెడ్డి, తెన్నేటి, మాగుంట, బైరెడ్డి
- తొలిసారి సభకు వచ్చిన వారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన ఓం బిర్లా

ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం టీడీపీ ఎంపీలకు ఇచ్చిన తేనీటి విందుకు బాపట్ల ఎంపీ లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి ప్రసాద్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓంబిర్లాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వారితో సమావేశమై వ్యక్తిగతంగా వివిధ అంశాలపై చర్చించారు. అలాగే సభ కార్యకలాపాలు ఇంకా బాగా జరిగేందుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు. తొలిసారి పార్లమెంట్‌కు వచ్చిన ఎంపీల అనుభవాలు అడగటంతో పాటు, తమ వైపు నుంచి కావాల్సిన మద్దతు గురించి అడిగి తెలుసుకున్నారు. తొలిసారి లోక్‌సభకు వచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.



# చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కార్యాచరణ

- త్వరలోనే నంది, నాటకోత్సవాలపై ప్రకటన
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- ఏపీ షార్ట్ ఫిల్మ్ విజేతలకు సత్కారం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్‌లోని ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో లఘు చిత్రాలు రూపొం దించిన యువ దర్శకులు, సాంకేతిక నిపుణులు, నటీనటులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా జనవరి 11న రాష్ట్రస్థాయిలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రతిష్ఠాత్మకంగా 'మా-ఏపీ' ఆధ్వర్యంలో తెనాలిలో ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026ను విజయవంతంగా నిర్వహించినందుకు పోటీల నిర్వాహకుడు, మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్ రాజా కృషిని కొనియాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో చర్చించి త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై ప్రకటన చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని సినిమా రంగానికి కేంద్రబిందువుగా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. సామాజిక చైతన్యంతో కూడిన చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకులు దిలీప్ రాజా ఏపీలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలని నిరంతరం తపిస్తున్నారని ప్రశంసించారు. సినిమా రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

### షార్ట్ ఫిల్మ్ విజేతలు వీరే

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 203 షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలు రాగా 2 వేల మంది నటీనటులు పాల్గొన్నారు. విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ శకునాల తీసిన ' మహావృక్షం' ప్రథమ బహుమతి, శ్రీకాకుళంకు చెందిన శ్రీనివాసరావు 'సింహాద్రి అప్పన్న' ద్వితీయ బహుమతి, పాలకొల్లుకు చెందిన నవీన్‌కుమార్ 'అబద్ధం వర్సెస్ నిజం' తృతీయ బహుమతి పొందింది. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు లక్ష రూపాయల నగదును అందించారు. ఉత్తమ నటిగా సుజిత(మనం), ఉత్తమ క్యారెక్టర్ నటిగా సాయి ప్రకర్ష (అబద్ధం వర్సెస్ నిజం) నటుడు పవన్ శర్మ(మన్ను-మిన్ను) బాలనటి హర్షతన్వీసా, యంగ్ టాలెంట్ రిత్విక్ రెడ్డి (అస్త్ర) త్రివిక్రమ్ (డెబ్యూ డైరెక్టర్) విలన్ మీసాల భాస్కర్, తెలుగు స్క్రిప్ట్ పరిశీలకులు మంజులూరి లక్ష్మీపతి మాస్టర్, జగదీష్, దర్శకత్వం నరేష్ దోనే తదితరులను సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగం ఆశ చూపి మోసం





- పాస్‌బుక్ ఉన్నా ఆన్‌లైన్ ఎక్కని భూమి
- యజమాని రాసిచ్చిన ఆస్తిపై కబ్జాకోరుల కన్ను..
- దొంగ పత్రాలతో ఆస్తి విక్రయానికి స్కెచ్
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి తన సమస్యను వివరిస్తూ కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన వెంకటేశ్వర్లు రాష్ట్ర సచివాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నానని చెప్పుకుంటూ తనకు ఉన్న పాత పరిచయంతో ఉద్యోగం ఇప్పి స్తానని నమ్మించి మోసం చేసినట్లు ఫిర్యాదు చేశారు. రూ.2 లక్షలు వసూలు చేశాడు. వెంకటేశ్వర్లు, యాగల శ్రీనివాసులు కలిసి 12-11-2021న రూ.5 వేలు, 13-11-2021న మంగళగిరి బస్టాం డ్ వద్ద రూ.1,50 లక్షలు నగదుగా తీసుకున్నారు. అలాగే రూ.50 వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించాను. డబ్బులు తీసుకున్నప్పటికీ నేటికీ ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు తిరిగి అడిగితే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ శాప్ చైర్మన్ రవి నాయుడుకు వినతిపత్రం అందజేశారు.

### లంచం ఇవ్వలేదని ఆన్‌లైన్ చేయలేదు

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామానికి చెందిన బ్రహ్మయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తనకు చెందిన 0.93 సెంట్ల పొలం ఆన్‌లైన్ రికార్డుల్లో చూపించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. పాత రికార్డులు, పాస్‌బుక్ ఉన్నప్పటికీ, భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. ఈ విషయమై తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు పలుమార్లు అర్జీలు పెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. పైగా తహసీల్దార్ సమస్య పరిష్కారం కోసం రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వలేని కారణంగా తన భూమి హక్కులు నిలిచిపోయాయి. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామానికి చెందిన శివకుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో యలమంచిలి రవికుమార్ భూములు, ఇళ్లకు సంబం ధించిన సంపూర్ణ హక్కులు తనవే. గత 30 ఏళ్ల సేవల గుర్తింపుగా రవికుమార్ బతికి ఉన్న సమయంలోనే అన్ని ప్రాపర్టీలను తన పేరుపై రాసి ఇచ్చారు. గుండె శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన సమయంలో రామాలయం రోడ్డులోని ఇంటిని వెంకట రమణ, రావి శ్రీధర్, వీర్ల కన్నయ్య తదితరులు తాళాలు పగలగొట్టి ఆక్రమించుకుని సామాన్లు దొంగతనం చేయడమే కాకుండా గోశాలలోని గోవులను కూడా అమ్ముకున్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టి సుండిపెంటకు వస్తే చంపేస్తామని బెదిరింపులు చేస్తున్నారు. ఇటీవల రవికుమార్ భార్య కూడా మరణించినప్పటికీ దొంగ పత్రాలు సృష్టించి ప్రాపర్టీలు అమ్ముతామని బేరాలు పెడుతు న్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### కేసు దర్యాప్తు చేయించాలి

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు కోట గ్రామానికి చెందిన ఎస్.కే.ఇమాంబీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారుడిని హత్య చేసి బావిలో పడేశారు. ఈ ఘటనపై కేసు నమోదైనప్పటికీ, నిందితుల పేర్లు ఇచ్చినా ఇప్పటివరకు వారి ని విచారణకు పిలవలేదు. అప్పటి యడ్లపాడు ఎస్ఐ, పోస్టుమార్టం చేసిన డాక్టర్, నరసరావుపేట డీఎస్పీ నిందితులతో కుమ్మక్కై రూ.45 లక్షలు లంచం తీసుకుని వారిని కాపాడుతున్నారు. మృతు డి సోదరుడు డబ్బులు తీసుకుని తప్పుడు వాంగ్మూలం ఇస్తున్నా డని, అతడు కంటి చూపు లేనివాడు. మృతుడు రిటైర్డ్ హెడ్ కాని స్టేబుల్ కుమారుడని కేసును నిష్పక్షపాతంగా పునర్విచారించి నిందితులు, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

### ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా వేధింపులు

కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన నాగేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. జిల్లాకు చెందిన ల్యాండ్ డీలర్ తనను మోసం చేశారు. డీటీసీపీ అనుమతులు ఉన్నాయని చెప్పి 8 ప్లాట్లకు రూ.35 లక్షలు, అనంతరం మరో రూ.15 లక్షలకు పైగా తీసుకుని ఇప్పటివరకు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయకుండా వేధిస్తు న్నారు. 11-09-2015 నుంచి ఈ వ్యవహారం కారణంగా తన వ్యాపారం పూర్తిగా నష్టపోయిందని, ప్రస్తుతం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. దీనిపై విచారణ జరిపి తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.


### వ్యాపారం పేరుతో మోసం

అనంతపురం జిల్లా యాడికి మండలం నగరూరు గ్రామానికి చెందిన రంగయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన సోద రుడు శరత్ కుమార్ బెంగుళూరులో సూపర్ మార్కెట్ వ్యాపారం నిర్వహించేవారని, అక్కడి నివాసి రాజ్ కుమార్ కొత్త వ్యాపారంలో భాగస్వామ్యం పేరుతో మోసపూరితంగా రూ.18.5 లక్షలు తీసుకుని తిరిగి ఇవ్వలేదు. డబ్బులు అడిగితే బెదిరింపులు, బ్లాక్ మెయిల్ చేసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేశారు. ఈ ఆర్థిక నష్టం, వేధిం పులు భరించలేక తన సోదరుడు విష గుళికలు తీసుకుని ఆత్మహ త్యాయత్నం చేసి మృతిచెందాడు. దీనికి కారణమైన వారిపై చర్య లు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరాడు.



# టెన్త్, ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- యాక్షన్ ప్లాన్ రూపొందించి సన్నద్ధం చేయాలి
- హాస్టళ్లలో వార్డెన్లు, పారిశుద్ధ్యంపై ఐవీఆర్ఎస్ సర్వే
- తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవిలోనూ వసతి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వెల్లడి
- సోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి స్వామి సమీక్ష






అమరావతి(చైతన్యరథం): టెన్త్, ఇంటర్ పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో ప్రతి విద్యార్థి పాస వ్వాలని, అన్ని హాస్టళ్లలో 100శాతం ఉత్తీర్ణత సాధిం చాలని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి జూమ్ ద్వారా సమీక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధంచేసే అంశం పై సూచనలు ఇచ్చారు. ముందుగా గత ఏడాది పరీక్ష ఫలితాలను జిల్లాల వారీగా జిల్లాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని హాస్టల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి.. అందు కనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యా ర్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి ట్యూటర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలి పారు. విద్యార్థుల చేత రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ పుస్తకాలు చదివించాలి.. విద్యార్థులకు వార్డెన్‌లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి.. ఎంసెట్, ఐఐటీ నీట్‌కు దరఖాస్తు చేయించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని విద్యా ర్థులకు వేసవి సెలవుల్లోనూ ప్రతి జిల్లాలో ఒక చోట వసతి, భోజన సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెనూ, వార్డెన్ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహ ణపై ఐవీఆర్ఎస్ ద్వారా విద్యార్థు ల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నాం.. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ ఉండాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శాని టేషన్ వర్కర్లను నియమిస్తున్నాం. అన్ని హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. నిర్మాణ పనులను డీడీలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడైనా కూటమిదే ప్రభంజనం

- ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే తేటతెల్లం
- కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు జనం జేజేలు
- సీఎం చంద్రబాబు పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం




2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహిస్తే మరోసారి కూటమి ప్రభుత్వానికే పట్టం కడతామని, కూటమి ప్రభుత్వ పాలనపై, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పరిపాలనపై రాష్ట్ర ఓటర్లు సంతృప్తి వ్యక్తం చేసినట్టు ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో తేటతెల్లమైంది. 19 నెలల స్వర్ణ పరిపాలనలో స్వర్ణాంధ్రవిజన్ 2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా ఇండియా టుడే సర్వే ద్వారా ఓటర్ల నాడి స్పష్టమవుతోంది.

## సర్వే వివరాలు

ఇండియాటుడే ఎప్పటికప్పుడు మూడ్ ఆఫ్ ది నేషన్ (ఎంవోటీఎన్) సర్వేచేస్తుంటుంది. తాజాగా తన సర్వే వివరాలను వెల్లడించింది. జాతీయస్థాయిలో మోదీ ఫ్యాక్టర్ ఇంకా బలంగా పనిచేస్తూ ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ సొంతంగా మెజారిటీ సాధిస్తుందని పేర్కొంది. అందుకు ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానం, దేశభద్రతపై పెరిగిన ఓటర్ల నమ్మకం ప్రభావితం చేశాయని వివరించింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ఎన్డీయే 352 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. బీజేపీ సొంతంగా 287 సీట్లు సాధించనుందని సర్వేలో పేర్కొంది. అలాగే ఇండి కూటమి మాత్రం 182 స్థానాలకు, మరీ కాంగ్రెస్ అయితే 80 స్థానాలకు పడిపోవచ్చని పేర్కొంది.

## ఆంధ్రప్రదేశ్‌లో అయితే..

ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల నాటి ప్రభంజనం ఇంకా కొనసాగుతోందని ఇండియా టుడే సీ ఓటర్ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. 2024లో ఎన్డీయే కూటమికి వచ్చిన ఫలితాలు చూస్తే మొత్తం 25 లోక్‌సభ సీట్లలో 16 టీడీపీకి, 2 జనసేనకు, 3 బీజేపీకి దక్కాయి. మొత్తం 21 ఎంపీ స్థానాలను కూటమి సాధించింది. వైసీపీ కేవలం 4 సీట్లకే పరిమితం అయింది. కానీ ఇండియా టుడే సీ ఓటర్ సర్వే ప్రకారం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగా ఎన్డీయే కూటమికి ఓటు శాతం 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగి పార్లమెంట్ సీట్లు 22- 24 వస్తాయని అంచనా వేసింది. రాష్ట్రంలో అల్లర్లు అశాంతి రేకెత్తించి విధ్వంసం సృష్టిస్తున్న జగన్ రెడ్డి చర్యలకు ప్రజలు భయపడిపోతున్నారు. మరోసారి అధికారం ఇస్తే రాష్ట్రం మరో 25 ఏళ్లు వెనక్కి వెళ్తుందని ప్రజలు భావిస్తున్నారు. అందులో భాగంగానే వైసీపీ ఓటు శాతం 40 నుంచి 39 శాతానికి పడిపోయినట్టు తేలింది. ఈ మేరకు 1 నుంచి 3 లోక్‌సభ స్థానాలను వైసీపీ గెలిచే అవకాశం ఉందని సర్వేలో స్పష్టమైంది. సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రజల్లో ఉన్న ఆశలు, ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు సానుకూలతను పెంచుతున్నాయి.

## గత పాలనలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం

నవరత్న పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను నవ మోసాలు చేసింది. జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను, వాస్తవంగా అమలు చేసిన కార్యక్రమాలను చూసి ప్రజలు విసుగు చెందారు. అమరావతి రాజధానిని అటకెక్కించేశారు. పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, డ్యాములు కొట్టుకుపోయి ప్రజలు మరణించినా పట్టించుకోలేదు. ఐదేళ్ల పాలనలో అరకొరగా రూ.84 వేల కోట్ల సంక్షేమం తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేశారు. అన్న క్యాంటీన్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక పథకాలను రద్దు చేశారు. అప్పులు, ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టారు. కులం, మతం ఆధారంగా రాజకీయం చేస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు. గంజాయికి కేంద్రంగా ఏపీని తయారు చేసి ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను డ్యామేజ్ చేశారు. యువతకు ఉపాధి లేదు, పరిశ్రమలను తరిమికొట్టారు. రాష్ట్ర ప్రజలకు ఐదేళ్ల పాలనలో ఏం చేశామో కూడా చెప్పు కోలేని స్థితిలో జగన్ పాలన సాగించారు. 2024 ఎన్నికల్లో అసెంబ్లీలో 11 సీట్లు మాత్రమే ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా తీరు మార్చుకొని వైసీపీ సైకో ముఠా అదే ధోరణిలో వెళుతోంది. రప్పారప్పా నరికేస్తామంటూ కార్యకర్తలు అంటే మంచిదేగా అంటూ జగన్ ప్రొత్సహించడం, వైసీపీ సైకోలు బూతులు మాట్లాడటం, విధ్వంసాలు సృష్టించడమే అజెండాగా పనిచేస్తున్నా జగన్ ఖండించపోవడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారు. జగన్ పాలన మాకొద్దని...మంచి పాలన మరోసారి కావాలనే ఓటర్ల మనోగతాన్ని ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే ద్వారా నిరూపితమైంది.

## 19 నెలల పాలనలో ప్రజా రంజక విధానాలు

పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 19 నెలల పాలనలో ఆ దిశగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసింది. దాదాపు ఈ 19 నెలల పాలనలో రూ.70 వేల కోట్ల సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసింది. పెన్షన్ల పథకానికే ఈ 19 నెలల్లో రూ.50 వేల కోట్లు ప్రజలకు నేరుగా అందజేసింది. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసింది. 90 శాతం హామీలు అమలు చేసి దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ రాష్ట్ర ప్రజలకు అందించలేనంతగా సంక్షేమం అమలు చేస్తూ... అభివృద్ధిని చేసి చూపిస్తోంది. మహిళా సాధికారతే దిశగా స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేసి రూ.1,200 కోట్లు అడ్వాన్సుగా చెల్లించి ఏపీఎస్ ఆర్టీసీపై భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దాదాపు 40 కోట్ల మంది మహిళలు, చిన్నారులు, బాలికలు, ట్రాన్స్‌జండర్లు ఈ ఆరు నెలల్లో స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకొని ఉచిత ప్రయాణాలు చేశారు. దాదాపు రూ.1,061 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ. రహదారులు బాగు చేసింది. సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు అమలు చేస్తోంది. ఇప్పటికే రూ.3,870 కోట్లతో హంద్రీనీవా పూర్తి చేసింది. పోలవరం పనులు 88 శాతం పూర్తయ్యాయి. పోలవరం భూ నిర్వాసితులైన గిరిజనులు, ఆదివాసీలకు రూ.1900 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటోంది. భోగాపురం ఎయిర్ పోర్టును శరవేగంగా నిర్మించింది. ఐదేళ్ల పాలనలో అడుగు ముందుకు పడని రాజధాని అమరావతిలో రూ.58 వేల కోట్లతో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 205 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 10 లక్షల మంది మూడు పూటలా రూ.5 కే నాణ్యతగల భోజనం చేస్తున్నారు. దాదాపు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి 26 లక్షల ఉద్యోగ కల్పనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు శ్రీకారం చుట్టారు. వెనకబడిన ఉత్తరాంధ్రలో ఐటీ హబ్, ఫార్మ్ హబ్ ఏర్పాటు, డేటా సెంటర్లతో పాటు, రాయలసీమను డ్రోన్ హబ్, హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతోంది. సోలార్ పవర్‌లో రాయలసీమను అగ్రభాగాన నిలిపే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంది. ఇలా అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తూ, చెప్పిన విధంగా సంక్షేమం అమలు చేస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సారథ్యంలోని కూటమి పాలనకు ప్రజలు జేజేలు కొడుతున్నారనే వాస్తవాన్ని ఇండియా టుడే సీ ఓటర్ సర్వే స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పిన విధంగా మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం కొనసాగిస్తే స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రం పురోగాభివృద్ధి చెందక మానదు.

- కర్నాటపు శ్రీనివాసరావు
టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

**●పెదపెంకి గ్రామంలో 80 లక్షలతో 18 పక్కా కాలువలకు శంకుస్థాపన**



బలిజిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ వస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేట మండలంలోని పెదపెంకి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 80 లక్షలతో 11 వీధుల్లో 18 పక్కా కాలువల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడుతూ... పెదపెంకి గ్రామంలో మురుగు కాలువల దుస్థితి వల్ల దోమలు గృహాల్లోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్న అన్నారు. దీని వల్ల ఎక్కువమంది గ్రామ ప్రజలు బోద వ్యాధితో మంచం పట్టారన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెదపెంకి గ్రామంలో సత్వరమే మురుగు కాలువలను ఎత్తు చేసేందుకు నిధులు మంజూరుకు సిఫార్సు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఒకేసారి ఈ 18 కాలువల నిర్మాణ పనులు ప్రారంభించి సత్వరమే పనులు పూర్తిచేయించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కాలినడకన వెళ్లిన ఎమ్మెల్యేకు ఎక్కడికి అక్కడ మహిళలు కుంకుమ తిలకాలు దిద్ది హారతులిచ్చారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, నాయకులు, రామ్మోహన్ నాయుడు, పాపినాయుడు, అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ హనుమంతరావు, జేఈ పవన్ కుమార్, ఎంపీడీవో వాణిశ్రీ, వివిధ గ్రామాల, పట్టణ టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు.

# రంగాతో అంబటికి పోలికా?: ఎం.వి ప్రణవ్ గోపాల్

**● వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**



విశాఖపట్నం (చైతన్యరథం): వంగవీటి రంగా వంటి మహా నాయకుడితో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్‌గోపాల్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల కోసం ప్రాణాలు అర్పించిన వంగవీటి రంగా స్థాయికి అంబటిని తీసుకురావడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని రంగా వంటి నేతతో పోల్చడం అవమానకరమని ఆయన వ్యాఖ్యానించారు. వంగవీటి రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయనతో సరిపోల్చడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. కాపులపై దాడులు అంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వంగవీటి రంగా, ముద్రగడ వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటం సరికాదని స్పష్టం చేశారు. హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని విమర్శించారు. తిరుపతి లడ్డూ విషయంలో నిజాలు వెలుగులోకి రావడంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావన తెరపైకి తెస్తున్నారని అన్నారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొంటూ, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంలో సమగ్రంగా రీ సర్వే : ఎమ్మెల్యే అతిది గజపతి



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ పాలనలో భూములు రీ సర్వేలో చాలా తప్పులు దొర్లాయని, వాటిని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని ఎమ్మెల్యే అదితి గజపతి రాజు చెప్పారు. మంగళవారం సారిక పంచాయతీలో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆమె రైతులకు అందించారు. గత ప్రభుత్వంలో రీ సర్వే ఇష్టానుసారం నిర్వహించారని, రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమగ్రంగా రీ సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో పాస్ పుస్తకాలు అందిస్తున్నారని వివరించారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని కోరారు. తహసీల్దార్ నీలా కూర్మనాథరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పబ్లిసిటీ పిచ్చికి ప్రభుత్వ ధనం నాశనం

**● రైతుల పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకుని కోట్ల రూపాయాలు దోచుకున్న ఘనుడు జగన్... మండిపడ్డ ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆముదాలవలస (చైతన్యరథం): జగన్ తన పబ్లిసిటీ పిచ్చికి ప్రభుత్వ ధనాన్ని నాశనం చేశారని, గత సైకో వైసీపీ ప్రభుత్వంలో రైతు పాస్ పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మలు వేసుకుని కోట్ల రూపాయాలు దోచుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. మంగళవారం లోద్దల కాగితపల్లి గ్రామంలో భూమి యాజమాన్య హక్కుపత్రం– రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. భూమి సంబంధిత సమస్యల వల్ల సంవత్సరాల తరబడి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు శాశ్వత పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. రైతు చేతిలో పాస్ పుస్తకం ఉంటే బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో భూ సర్వే సరిగ్గా జరగకపోవడం వలన భూ వివాదాలు, రికార్డుల లోపాల వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని, వాటిని సరిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. భూమి హక్కులు కేవలం పత్రాలు కాదు -- రైతుకు భరోసా, భవిష్యత్తుకు భద్రత అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, మండల అధ్యక్షులు అంబాలా రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ భూమిపై స్పష్టమైన హక్కులు కల్పించినందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కి, ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

# గాజువాక నియోజకవర్గ అభివృద్ధిపై క్షేత్రస్థాయి పర్యటన

**● వీఎంఆర్‌డీఏ కమిషనర్‌తో కలిసి ప్రాంతాలను పరిశీలించిన పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం / గాజువాక (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వీఎంఆర్‌డీఏ కమిషనర్‌తో కలిసి గాజువాక నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, మౌలిక వసతుల అవసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గాజువాక అభివృద్ధికి సంబంధించి ప్రతి పనిలో స్పష్టత, పారదర్శకత, కాలపరిమితి తప్పనిసరిగా ఉండాలని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ఫలితాలు కనిపించాలంటే ప్రణాళికలతో పాటు కార్యాచరణ కూడా సమాంతరంగా సాగాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో పార్కింగ్, పిల్లల ఆటస్థలాల అభివృద్ధి విషయంలో తాత్కాలిక ఏర్పాట్లకు కాకుండా దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు తెలిపారు. పిల్లల ఆటస్థలాల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, తక్కువ నాణ్యత గల భద్రతా నెట్‌లు లేదా సామగ్రి ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఆలయాల ముందు టైల్స్ ఏర్పాటు చేసే పనుల్లో కూడా ప్రజా ఉపయోగ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటివరకు కాలపరిమితి, బడ్జెట్ అంశాల్లో స్పష్టత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వుడా కాలనీ అసోసియేషన్ కేసు నేపథ్యంలో కళాక్షేత్రం లీజ్ అంశాన్ని సమీక్షిస్తూ, అడ్డదిడ్డంగా లీజులు ఇచ్చే విధానాన్ని పూర్తిగా మానుకోవాలని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. చట్టపరమైన పరిశీలన అనంతరం ఓపెన్ పబ్లిక్ ఆక్షన్ నిర్వహించడమే పారదర్శక మార్గమని అభిప్రాయపడ్డారు. లీగల్ ఓపీనియన్, ఆక్షన్ టైమ్‌లైన్‌ను త్వరగా ఖరారు చేయాలని అధికారులను కోరారు. ఆదర్శ స్కూల్, స్టేడియం మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులపై జరిగిన చర్చల్లో కేవలం ప్రతిపాదనలకే పరిమితం కావడం పట్ల పల్లా గారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంత నిధులు అవసరం, ఏ శాఖ లేదా వనరుల ద్వారా సమకూరుస్తారు అనే అంశాలపై ముందుగానే స్పష్టత ఉండాలని తెలిపారు. స్పష్టమైన కార్యాచరణ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యంగా చేపట్టాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. రోడ్లు ఏ విధంగా ఉండాలి, డ్రైనేజీ, లైటింగ్ వంటి అంశాలు ఎలా అమలు చేయాలి అనే విషయాల్లో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అమలు చేసే ఏజెన్సీని కూడా స్పష్టంగా నిర్ణయించాలని అధికారులను కోరారు. వన్ టౌన్ నుంచి యారాడ బీచ్ వరకు రోడ్డు అభివృద్ధి, అనుసంధాన బ్రిడ్జి ప్రతిపాదన గాజువాక పర్యాటకాభివృద్ధికి ఎంతో కీలకమని పల్లా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. అయితే ఇది భారీ వ్యయంతో కూడిన ప్రాజెక్ట్ కావడంతో సాధ్యతా అధ్యయనం, అలైన్‌మెంట్, డీపీఆర్ పూర్తయిన తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతిపాదనలకే పరిమితం కాకుండా కార్యాచరణతో ముందుకు రావాలని అధికారులను కోరారు.

# కూటమి విజయానికి సమన్వయంతో ముందుకు సాగాలి... శ్రేణులకు ముప్పిడి సూచన



తాళ్లపూడి (చైతన్యరథం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం తాళ్లపూడిలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు మాట్లాడుతూ.. రాబోయే గోదావరి పుష్కరాలకు కొవ్వూరు నియోజకవర్గానికి నిధులు మంజూరయ్యేలా ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. చిన్నచిన్న విభేదాలు విడనాడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలపాలన్నారు. ఈ సమావేశంలో ద్విసభ్య కమిటీ సభ్యులు సుబ్బారాయ చౌదరి, రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ శ్రీరామ్, ఉపాధ్యక్షురాలు మంగామణి, తెదేపా మండలాధ్యక్షుడు దుర్గారావు తదితరులు ఉన్నారు.

# వైసీపీది రివర్స్ డ్రామా రాజకీయాలు

**●సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు వ్యాఖ్యల వెనుక వైసీపీ కుట్ర : ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అంబటి రాంబాబు వ్యాఖ్యల వెనుక వైసీపీ కుట్ర ఉన్నదని, పథకం ప్రకారం శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, రివర్స్ డ్రామాలకు పాల్పడుతున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు, అనంతర పరిణామాలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘాటుగా స్పందించారు.

**తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంపై స్పందన**

"తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, వారం రోజుల్లో అన్ని విషయాలు స్పష్టంగా బయటకు వస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై త్వరలోనే పూర్తి వాస్తవాలు బయటపడతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. "రెండు రోజుల్లో బూజు పట్టిన లడ్డు మీ పాలనను గుర్తు చేస్తోంది. మీ హయాంలో లడ్డు ఎలా ఉందో, మా హయాంలో ఎలా ఉందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని గళ్ళా మాధవి తేల్చిచెప్పారు.

**అంబటి మాట మార్చడం హాస్యాస్పదం**

సీఎం చంద్రబాబునాయుడును దూషించి, ఆ తరువాత "నేను అనలేదు, స్పర్ ఆఫ్ ద మూమెంట్‌లో వచ్చాయి" అంటూ అంబటి మాట మార్చడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే విమర్శించారు. "కార్యకర్తలను నేను రెచ్చగొట్టానని చెబుతున్నారు... దానికి ఆధారాలు ఎక్కడ ఉన్నాయి? నేను దాడి చేయాలనుకుంటే మీరు టీడీపీ కార్యాలయంపై చేసినట్టు చేయించలేనా?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిలదీశారు.

**మహిళల అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి**

పెమ్మసాని చంద్రశేఖర్ భార్యను రాజకీయాల్లోకి లాగడం ఎందుకని ప్రశ్నించారు. "ఈ ఘటనకు ఆమెకు ఏం సంబంధం? ఆమె ఎందుకు సమాధానం చెప్పాలి?" అని ఎమ్మెల్యే గళ్ళా గట్టిగా ప్రశ్నించారు. మహిళలపై దాడి గురించి మాట్లాడుతున్న అంబటి కుమార్తె... తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త పై అంబటి కార్యాలయం వద్ద దాడి జరిగినప్పుడు తండ్రిని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. "మీ నాన్న పవన్ కళ్యాణ్ గురించి అవమానకరంగా మాట్లాడినప్పుడు కులం గుర్తుకు రాలేదా? ఇప్పుడు మాత్రం కులాన్ని ఎందుకు వాడుకుంటున్నారు?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. మేము మాట్లాడితే రెచ్చగొట్టినట్టా? మీరు మాట్లాడితే ప్రశ్నించడమా?" అంటూ వైసీపీ నేతల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.

**అసెంబ్లీలో తేల్చుకుందాం**

"వైసీపీ ఎమ్మెల్యేలకు దమ్ముంటే ఈ నెల 11న మీ 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రండి. అక్కడే అన్ని అంశాలు తేల్చుకుందాం. 2029 వరకు ఎందుకు వేచి చూడాలి?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. "మా ఎంపీని, నన్ను డమ్మీలు అన్నా భరించాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషిస్తే క్షమాపణ అడగడంలో తప్పేముంది?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

**వైసీపీది రివర్స్ డ్రామా రాజకీయాలు**

గత రెండు రోజుల పరిణామాలన్నీ వైసీపీ ఆడుతున్న రివర్స్ డ్రామా రాజకీయాలేనని గళ్ళా మాధవి మండిపడ్డారు. ఒకవైపు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, మరోవైపు బాధితులమని నటించడం వైసీపీకి అలవాటేనని విమర్శించారు. "మీరు 11 సీట్లకే ఎందుకు పరిమితమయ్యారో ప్రజలకు తెలుసు. మేము చీపుర్లు తీసుకుని వచ్చాం... రాడ్లు కాదు. మా ఇంటి ఆడవాళ్లను తిడితే కోపం రాదా?" అని ఎమ్మెల్యే గళ్ళా ప్రశ్నించారు. తమ మహిళా కార్యకర్తపై దాడి మొదలుపెట్టింది వైసీపీనేనని, తాము చేసింది కేవలం నిరసన మాత్రమేనని స్పష్టం చేశారు.

**సీఎం స్థాయిని తాకితే ఊరుకోం**

"మమ్మల్ని డమ్మీలు అన్నా స్పందించలేదు. మాపై ఎన్ని విమర్శలు చేసినా భరించాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిని తాకితే మాత్రం చూస్తూ ఊరుకోం" అని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. 'గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైనవాళ్లతో వైసీపీ సోషల్ మీడియా నడుస్తోందని, కొందరు నేతలు నన్ను జుట్టు పట్టుకుని తీసుకొస్తామని మాట్లాడుతున్నారు. ఇలాంటి వ్యాఖ్యలను మీరు సమర్థిస్తారా?" అని అంబటి రాంబాబు కుమార్తెను ప్రశ్నించారు.

**అభివృద్ధికే మా సమయం**

"మాకు కక్షా రాజకీయాలకు టైమ్ లేదు. మా సమయం మొత్తం గుంటూరు అభివృద్ధికే కేటాయిస్తున్నాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "జగన్ మూడు అస్త్రాలు వాడతారు -- ముందు సానుభూతి, తర్వాత కులం, ఆ తర్వాత మతం. అదే ఆయన రాజకీయ నైజం" అని ఘాటుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. అమరావతి మహిళలపై దాడులు జరిగినప్పుడు మహిళా హక్కులు గుర్తుకు రాలేదా? పవన్ కళ్యాణ్ గారి కుటుంబ మహిళలను తిట్టినప్పుడు మీకు మహిళలపై ప్రేమ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. "కాపు అంటే మంచిని కాపాడే వారు. అంబటి రాంబాబు లాంటి వారిని నిజమైన కాపులు నమ్మరు" అని వ్యాఖ్యానించారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



అనపర్తి (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆరోగ్య సేవలు లభించని వ్యాధులకు వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం నియోజకవర్గంలోని సుమారు 76 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.57 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే, తెదేపా నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డితో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ను పునరుద్ధరించి ఆపన్న హస్తంగా నిలుస్తుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# సమన్వయంతో పనిచేసి టీడీపీ ప్రగతికి కృషి చేయాలి : గన్ని

ఉంగుటూరు (చైతన్యరథం): పాత, కొత్త నాయకులు సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ ప్రగతికి కృషి చేయాలని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం అక్కుపల్లి గోకవరం, గొల్లగూడెం శివారు కొత్తగూడేనికి చెందిన పలువురు తెదేపాలో చేరారు. భీమడోలులోని క్యాంపు కార్యాలయంలో వీరికి గన్ని వీరాంజనేయులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని, తెదేపాలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం పార్టీ పిలుపు మేరకు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఉంగుటూరు మండలాధ్యక్షుడు వేములపల్లి సుధీర్, కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ చింతల వాసు, నాయకులు ఫకీర్ చౌదరి, మన్నే పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# వేలు పెట్టడానికే ఆలోచించే సమస్యలో.. జగన్ ఏకంగా కాలు పెట్టాడు

**●భూ రక్ష పేరుతో ప్రజలభూముల భక్షణకు ప్రయత్నించాడు**

**●జగన్ సృష్టించిన భూ సమస్యలు పల్లెల్లో కొట్లాటకు దారితీశాయి**

**●గణపవరం, సాతులూరు రైతులకు ప్రభుత్వ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని పెద్ద తప్పు గతంలో జగన్ చేశాడని, సున్నితమైన ప్రజల భూముల సమస్యలో వేలుపెట్టాలంటేనే ఎవరైనా వెనుకాడతారని, అలాంటిది జగన్ ఏకంగా కాలు పెట్టి, భూ రక్ష పేరుతో ప్రజల భూముల భక్షణకు ప్రయత్నించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం, సాతులూరు గ్రామాల్లో కూటమిప్రభుత్వం రాజముద్రతో ముద్రింపచేసిన పట్టాదారు పాసుపుస్తకాలను కూటమినాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

**జగన్ సమస్య వల్ల ఐక్యంగా ఉండే గ్రామాల్లో కొట్లాటలు ప్రారంభమయ్యాయి**

చిన్న అక్షరం కూడా తప్పులేని సమగ్ర సమాచారంతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అర్హులైన ప్రతి రైతుకు అందించేవరకు ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అంత తేలిగ్గా విడిచిపెట్టరని ఈ సందర్భంగా ప్రత్తిపాటిచెప్పారు. జగన్ భూ రక్ష సమగ్ర సర్వే పేరుతో రైతుల భూముల గట్లు, హద్దురాళ్లు, అడంగల్ మ్యాపులు, భూవివరాలు అన్నీ మార్చేయించాడని, వైసీపీనేతలు ఇష్టానుసారం భూముల హద్దులు మార్చి రైతుల్ని ఇబ్బందులకు గురిచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ సృష్టించిన సమస్యవల్ల ఐక్యంగా ఉండే గ్రామస్తులు.. తమలో తామే కొట్లాడుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజల ఆస్తుల మధ్య జగన్ రాజేసిన చిచ్చును సరిచేయడానికి కూటమిప్రభుత్వం ఇప్పటికీ ఎన్నో కష్టాలు ఎదుర్కుంటోందన్నారు.

**భూ సమస్యలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు**

రైతులెవరూ తమ భూ సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి, గణపవరం గ్రామ పరిధిలో 1326 పాసు పుస్తకాలకు గాను అధికారులు 1256 పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. భూ సమస్యలపై ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు.

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



ఉంగుటూరు (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేశారని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆరోపించారు. మంగళవారం ఏలూరు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రీ సర్వే పూర్తైన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో కూడిన నూతన పాసు పుస్తకాలు పంపిణీ చేస్తోందని అన్నారు. తప్పులను సరిదిద్ది భూవివాదాలు లేకుండా చేయడమే తమ ప్రభుత్వ కర్తవ్యం అని వివరించారు. తహసీల్దార్లు పూర్ణచంద్ర ప్రసాద్, దుర్గాప్రసాద్, చేబ్రోలు సర్పంచి రాందే లక్ష్మి సునీత, జనసేన మండలాధ్యక్షులు పంది రాంబాబు, దొరబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో డ్రగ్స్‌పై దండయాత్ర



అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్ దండయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 'జీవితాన్ని ప్రేమించు- డ్రగ్స్ కు దూరంగా ఉండు' అనే నినాదంతో బీఆర్టీఎస్ రోడ్డు, శారదా జంక్షన్ వద్ద సైకిల్, ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా డ్రగ్స్ వద్దు.. యోగా ముద్దు అంటూ యోగా చేశారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజ శేఖర బాబు ఐపీఎస్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సైకిల్ తొక్కి ర్యాలీలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ◆ 36వ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్



పెదకూరపాడు (చైతన్యరథం): క్రోసూరు మండలం పెరికపాడులో ఉన్నా రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశించారు. 36వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్... 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని క్రోసూరు మండలం పెరికపాడులో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ఇప్పటి వరకు 57 లక్షల రూపాయలను ప్రభుత్వం నిధులను ఖర్చు చేసిందన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): పెనుగుదురుపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన భూమి యజమాన్యపు హక్కు పత్రాలు మరియు పట్టాదారు పాసుపుస్తకాలను స్వయంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు. “మీ భూమి – మీ హక్కు” అనే నినాదంతో ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో, ఎలాంటి వ్యక్తిగత ఫోటోలు లేకుండా కేవలం రాజముద్రతోనే ఈ పాసుపుస్తకాలను అందజేయడం రైతుల్లో విశేష ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... భూమి యజమాన్యపు చట్టబద్ధ హక్కులు రైతులకు అందడం ద్వారా వారి ఆర్థిక భద్రత మరింత బలపడుతుందని తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఎడ్లపల్లి గ్రామంలోని PM SHRI పాఠశాల, ఆలపాటి వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన “శ్రీ రావి సునీల్ దత్తు స్మారక కళావేదిక” ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంస్కృతిక మరియు కళాత్మక ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కళావేదిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తేనీటి విందు



ఢిల్లీ (చైతన్యరథం): లోకసభ స్పీకర్ ఓంబిర్లా పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం టీడీపీ ఎంపీలకు ఇచ్చిన తేనీటి విందుకు బాపట్ల ఎంపీ లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి ప్రసాద్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓంబిర్లాను టీడీపీ ఎంపీలు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా టీడీపీ ఎంపీలతో సమావేశమై వ్యక్తిగతంగా వారితో వివిధ అంశాలపై చర్చించారు. అలాగే సభా కార్యకలాపాలు ఇంకా బాగా జరిగేందుకు ఎంపీల వద్ద నుంచి స్పీకర్ ఓంబిర్లా సలహాలు, సూచనలు తీసుకున్నారు. తొలిసారి పార్లమెంట్‌కి వచ్చిన ఎంపీల అనుభవాలు అడగటంతో పాటు, తమ వైపు నుంచి కావాల్సిన మద్దతు గురించి అడిగి తెలుసుకున్నారు.

## నున్నలో రూ.4.36 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

◆సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి అరెస్ట్ సమంజసమే

◆రాజకీయాల్లో భాషా నియంత్రణ అవసరం : యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ చేశారు. గతంలో ఈ గ్రామాలు ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న సమయంలో తగిన నిధులు అందేవని, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో ఉండటంతో నిధుల కొరత ఏర్పడి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలం నున్న పంచాయతీ పరిధిలో నున్న బైపాస్ రోడ్డు అభివృద్ధికి 2.36 కోట్ల రూపాయలు, విజయవాడ–నుజివీడు రోడ్డులో 10వ కిలోమీటర్ నుంచి 16వ కిలోమీటర్ వరకు రోడ్డు పనుల కోసం 2.70 కోట్ల రూపాయలు, మొత్తం 4.36 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామవరప్పాడు వంటి గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, మురుగునీటి సమస్యతో పాటు తాగునీటిలో ఉప్పు స్థాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ రూరల్‌లోని తొమ్మిది గ్రామాలను వీఎంసీలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. నున్న సెంటర్ విస్తరణ కోసం మరో 4.5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రిని కోరామని, త్వరలోనే ఆ నిధులు కూడా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నున్న సెంటర్ వద్ద రోడ్డు వెడల్పు కేవలం 30 నుంచి 35 అడుగుల వరకు మాత్రమే ఉండటంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని 80 నుంచి 90 అడుగుల వరకు విస్తరించడమే లక్ష్యమని చెప్పారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, అందరికీ నచ్చజెప్పి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. వీఎంసీలో విలీనం చేస్తే పన్నులు పెరుగుతాయనే అపోహలు అవసరం లేదని... సీఆర్‌డీఏ పరిధిలో ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన పన్నులు అమలులో ఉన్నాయని తెలిపారు.

**తిరుమల లడ్డూ విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు**

తిరుమల లడ్డూ అంశంలో రాజకీయాలు చేయడం సరికాదని యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. దేవుడు అందరికంటే పైన ఉంటాడని, ఆయన్ను వివాదాల్లోకి లాగడం తన మనస్సాక్షికి నచ్చదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు వంటి వారిని అరెస్ట్ చేయడం సమంజసమేనని ఆయన సమర్థించారు. రాజకీయ నాయకులు భాషా నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని, గతంలో పత్రికలు ఇలాంటి బూతు వ్యాఖ్యలను ప్రచురించేవి కావని, ఇప్పుడు లైవ్ మీడియా కారణంగా హద్దులు దాటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని పేర్కొన్న ఆయన, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఏర్పడిందన్నారు. అందుకే మల్లవల్లి, వీరపనేనిగూడెం వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తున్నాయని, వాటి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. దొంగ శంకుస్థాపనలు చేయడం, కేవలం శిలాఫలకాలకే పరిమితమవ్వడం తనకు ఇష్టం లేదని, అభివృద్ధినే అజెండాగా తీసుకుని ముందుకు సాగుతానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, నున్న గ్రామ టిడిపి అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, విజయవాడ రూరల్ మండల తెలుగుయువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు గుజ్జర్లపూడి బాబూరావు, మాదు శివరాంప్రసాద్, పోలా రెడ్డి సాంబి రెడ్డి, యార్కరెడ్డి కోటిరెడ్డి, బొకినాల తిరుపతిరావు, పామర్తి శ్రీనివాసరావు, మాదు మహేష్, భీమవరపు సుదీప్ రెడ్డి, నుక్కెళ్ళ సురేష్, యార్కరెడ్డి వెంకట్ రెడ్డి, పాలడుగు మల్లికార్జునరావు, రామినీడు బసవపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ చేయూత



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. మంగళవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని పలువురికి బడ్డీకొట్లు, టిఫిన్, తోపుడు బళ్ళు, ట్రై సైకిల్‌ను స్థానిక నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన గెద్దం అంజమ్మ, 29వ వార్డుకు చెందిన తోట దుర్గ, 25వ వార్డుకు చెందిన ఊట్ల కుమారి, 26వ వార్డుకు చెందిన షేక్ కరీమున్ లకు టిఫిన్ బళ్ళు అందజేశారు. 28వ వార్డుకు చెందిన మునిగెటి లక్ష్మి, టిడ్కోకు చెందిన టంగుటూరు సరితకు బడ్డీ కొట్లు, 20వ వార్డుకు చెందిన పల్లారపు రమణకు తోపుడు బండి, 21వ వార్డుకు చెందిన మునగాల నాగమల్లేశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్ళు, ఇస్త్రీ బళ్ల అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు.

## రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు... ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ భూమి హక్కులు మరియు పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం, 1971 – రీసర్వే చేసిన గ్రామాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి ప్రభుత్వ చిహ్నంతో కొత్త పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. మంగళవారం తోట్లవల్లూరు మండలంలోని యాకమూరు గ్రామంలో 382 “కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను” ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలలలో అందించిన పథకాలు, అభివృద్ధిని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ ప్రజల ఆస్తులను దోచుకునేందుకు ప్రయత్నం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ శనివరపు కృష్ణ సుమన్ గారు,సీనియర్ నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా వేమిరెడ్డి దంపతులు

## ● నగర పాలక సంస్థ సచివాలయ కార్యదర్శి రఘుకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ప్రజాసేవ అంటే కేవలం అభివృద్ధి పనులు చేయడమే కాదు.. ఆపదలో వున్న వారిని ఆదుకోవడంలో తమకు తామే సాటి అని వేమిరెడ్డి దంపతులు నిరూపించారన్నారు. కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నెల్లూరు నగరపాలక సంస్థ సచివాలయ కార్యదర్శి రఘు సతీమణి పావనికి వైద్య ఖర్చులు భారమై ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందుల గురించి మేయర్ రూప్ కుమార్ ద్వారా తెలుసుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రాణాపాయ పరిస్థితిలో వున్న పావనిని ఆదుకోవలసిందిగా తన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి చెప్పడంతో... మానవతా దృక్పధంతో స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నగరపాలక సంస్థ సచివాలయ కార్యదర్శి రఘుకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఢిల్లీలో వుండడంతో ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నగర మేయర్ మరియు కమీషనర్ల సమక్షంలో రఘుకు 3 లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పి రూప్ కుమార్ యాదవ్ మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... ఎంపి వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు. వైద్య ఖర్చులు భారమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న పావనిని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగరపాలక సంస్థ కమీషనర్ నందన్ మాట్లాడుతూ... సచివాలయ ఉద్యోగి కుటుంబం పడుతున్న కష్టాన్ని తమ సొంత కష్టంగా భావించి ఆదుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సేవా దృక్పధాన్ని ప్రశంసించారు. మానవత్వమే చిరునామాగా స్పందించి ప్రాణాపాయ స్థాయిలో వున్న సచివాలయ ఉద్యోగి సతీమణి వైద్య ఖర్చులకు 3 లక్షలు ఆర్థిక సహాయం అందించిన వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని అభినందించారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన వేమిరెడ్డి దంపతులకు రఘు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విజయవాడ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనుల్లో చిన్న కాంట్రాక్టరులు నష్టపోకుండా ఎంపీ కేశినేని శివనాథ్ చర్యలు

## ●ఆగిపోయిన బిల్లులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి

ఢిల్లీ /విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణ పనులకి సంబంధించి కాంట్రాక్టర్ మారటంతో....చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బంది పడకుండా ఎంపీ కేశినేని శివనాథ్ తగు చర్యలు చేపట్టారు. మంగళవారం పార్లమెంట్‌లో కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ఆయన కార్యాలయంలో కలిశారు. విజయవాడ ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి పనుల జాప్యం కారణంగా పాత కాంట్రాక్టర్ ను మార్చిన నేపధ్యంలో చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బంది పడకుండా బిల్లులు మంజూరు చేయాలని కోరారు..కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణం స్పందించిన సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

### రాజస్థాన్‌లో స్కూల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

విజయవాడకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోల్డ్ మోడల్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, పాబుదేవి ఓట్మల్ గోరాజీ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ ప్రవీణ్ కుమార్ జైన్, ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిశారు. రాజస్థాన్ జాలోర్ జిల్లాలని రేవత్రా ప్రాంతంలో పాబుదేవి ఓట్మల్ గోరాజీ చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన పాబుదేవి ఓట్మల్ గోరాజీ, గవర్నమెంట్ సీనియర్ సెకండరీ స్కూల్ (గోల్డ్ మెడల్ ) ప్రారంభోత్సవక కార్యక్రమానికి



రావాల్సిందిగా ఆహ్వానించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ సీనియర్ సెకండరీ స్కూల్ రాజస్థాన్ ప్రభుత్వానికి అప్పగించినట్లు ప్రవీణ్ కుమార్ జైన్ వారికి తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి మేరకు కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్కూల్ ప్రారంబోత్సవానికి రావటానిక అంగీకరించారు.

# కాకాణి మురికి వ్యాఖ్యలపై పోలీసుల నోటీసులు

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి మురికి వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు నెల్లూరు జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు నెల్లూరులోని కాకాణి ఇంటికి వెళ్లి నోటీసులు అందజేశారు. ఈ రోజు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. అయితే ఎందుకోసం రమ్మంటున్నారో చెప్తేనే వస్తానని పోలీసులకు స్పష్టం చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మూడు రోజుల క్రితం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డిపై పరుష పదజాలంతో మాట్లాడారు. చంద్రబాబు, సోమిరెడ్డి తల్లిదండ్రులపై మురికి వ్యాఖ్యలు చేశారు. దీనిపై టీడీపీ నేతలు స్పందించారు. కొన్నాళ్లుగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, రెచ్చగొట్టే ధోరణితో కాకాణి వ్యాఖ్యలు చేస్తున్నారని, కండిషన్ బెయిల్‌పై ఉండి కూడా పోలీసు, చట్టాలను లెక్కచేయడం లేదని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామంటూ బహిరంగంగా అధికారులను బెదిరిస్తున్నారని పోలీసులకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. టీడీపీ నేతల ఫిర్యాదులతో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలులో కేసులు నమోదు చేశారు.



### విడదల రజినిపై కేసు నమోదు

పల్నాడు జిల్లా యడ్లపాడు పోలీసులు వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి విడదల రజినిపై కేసు నమోదు చేశారు. విడదల రజినితో పాటు 21 మంది వైసీపీ నేతలపై స్థానిక టీడీపీ కార్యకర్తల ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 30వ తేదీన యడ్లపాడు మండలం బోయపాలెంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో విడదల రజిని చేపట్టిన శుద్ధి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. తిరుమల లడ్డూ అంశంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ ఆమె ఆలయంలో పరిసరాలను శుభ్రం చేసేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణకు సంబంధించి టీడీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు రజినితో పాటు వైఎస్సార్సీపీ నేతలపై కేసు నమోదు చేశారు.

# దాసరిపల్లి ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): ఇటీవల కొన్ని రోజుల క్రితం ఉదయగిరి సమీపంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి–కుమారులు సయ్యద్ సాహేర, సయ్యద్ మజహర్‌లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి స్వగ్రామానికి స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాన్ని కలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడంతో పాటు, ఈ అపార నష్టాన్ని తట్టుకునేలా మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతుల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఇలాంటి విషాదకర ఘటనలో తమ కుటుంబం ఎదుర్కొంటున్న బాధను తాను పూర్తిగా అర్థం చేసుకుంటున్నానని తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## ●15 మందికి 16 లక్షల చెక్కులు అందజేసిన టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని టీడీపీ యువనాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 15 మందికి రూ.16 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు సీఎం భరోసా కల్పిస్తున్నారని, సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకొన్న వారందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 420 మందికి 4 కోట్ల 3 లక్షల రూపాయల చెక్కులు అందజేయడం జరిగిందని, పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని.. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు పెద్దఎత్తున రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలి

## ●నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి : కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): అంబటి రాంబాబు ఇక జీవితంలో నోరు తెరవకుండా టీడీపీ నేతలు గట్టిగా బుద్ధి చెప్పారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి పవిత్రతను గత వైసీపీ ప్రభుత్వం మంటగలిపిందన్నారు. 48వ డివిజన్‌లో జరిగిన ప్రజా దర్బార్‌లో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలపై, ముఖ్యంగా అంబటి రాంబాబుపై నిప్పులు చెరిగారు. కోట్లాది మంది ఆరాధ్య దైవమైన స్వామివారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపి భక్తుల మనోభావాలతో ఆడుకున్న దుర్మార్గుడు జగన్ అంటూ ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో లడ్డూ నాణ్యతను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. అప్పట్లో లడ్డూ తింటే భక్తులకు కడుపులో మంట వచ్చేదన్నారు. జగన్ చేసిన పాపాలను సీఎం చంద్రబాబు కడిగేస్తున్నారని వెల్లడించారు. ఇప్పుడు లడ్డూ తింటుంటే భక్తులకు ఆ పాత రుచి, సంతృప్తి కనిపిస్తున్నాయి.” అని ఆయన పేర్కొన్నారు. అంబటి రాంబాబు.. నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. విజన్ కలిగిన సీఎం చంద్రబాబును ఉద్దేశించి అంబటి వాడుతున్న భాష ఆయన అహంకారానికి నిదర్శనమన్నాడు. అసెంబ్లీని కౌరవ సభగా మార్చిన చరిత్ర మీదని. ముఖ్యమంత్రిని దూషించినందుకు అంబటిపై తక్షణమే నాన్–బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు. కనీసం 150 రోజుల పాటు బెయిల్ రాకుండా జైల్లో పెడితేనే ఇలాంటి వారికి బుద్ధి వస్తుంది” అని హెచ్చరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమం అద్భుతంగా జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అధికారుల సమక్షంలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. మంత్రి నారాయణ ఆలోచనలు అద్భుతంగా ఉన్నాయన్నారు.

## ఎన్డీయే కూటమితోనే రాయలసీమ సస్యశ్యామలం

**●శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వెల్లడి**




శ్రీశైలం (చైతన్యరథం): ఎన్డీయే కూటమితోనే రాయలసీమ సస్యశ్యామలం చేయడం తథ్యమని, రాయలసీమ లిఫ్ట్ పాపం జగన్ మోహన్ రెడ్డిదేనని అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ... "అనుమతులు లేక 2020వ ఏడాదిలో ఎన్‌జీటీ ఆదేశాలతో పనులు నిలిపివేసి రూ.100 కోట్లు జరిమాన కట్టి ప్రాజెక్ట్‌ను జగన్‌రెడ్డి గాలికి వదిలేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి సీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2 వేల కోట్లే ఖర్చు పెట్టారు. 2014 – 19లో చంద్రబాబు ప్రభుత్వం రూ.12,011 కోట్లు ఖర్చు చేసింది. మళ్ళీ ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వ 19 నెలల పాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసింది. రాయలసీమలోని ప్రతి ప్రాజెక్ట్ ఖరీఫ్‌లో సాగునీరు పుష్కలంగా అందించి నేడు రబీకి 80 శాతం పూర్తి నిల్వతో ఉన్నాయి. జగన్, సీమ వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే రాయలసీమ రైతులకు ద్రోహం అంటూ.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. సీమలో జగన్ కార్యకర్తలతో సహా ప్రతి రైతు ఆనందంగా ఉన్నాడు.. ఒక్క జగన్ తప్ప... సీమ లిఫ్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలు తమ సొంత నియోజకవర్గాలకు గతంలో ఏమి వెలగబెట్టారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే పట్టించుకోలేదు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు సాగునీరు అందించారు. శ్రీశైలం నియోజకవర్గంలోనే సాగునీటి ప్రాజెక్టులకు గత నాయకులు ఒక్క రూపాయ నిధులు కేటాయించలేక పోయారు. వైసీపీ పాలనలో సిద్దాపురం ప్రాజెక్టు అడవిని తలపించేది.. నేడు రూ.10 కోట్ల నిధులతో పూర్వవైభవం తెచ్చాం. పంట కాలువలు, మరో ఐదు గ్రామాలకు సాగునీరు అందించేందుకు రూ.85 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. రాబోయే రెండేళ్లలో పనులను పూర్తి చేసి.. సిద్దాపురం ప్రాజెక్ట్‌తో ఆత్మకూరు మండలంలోని 28వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. కేసి కెనాల్, తెలుగుగంగ, మల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డి పాడు, బాణకచర్ల, గాలేరు నగరి, హంద్రీ నీవా వంటి అనేక సీమ ప్రాజెక్టులకు వందల కోట్లు ఖర్చు చేసి సాగునీరు అందిస్తూ.. రైతన్నలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలిచింది." అని బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## కూటమి ప్రభుత్వంలో రాయలసీమ రతనాల సీమగా మారింది

**●హంద్రీనీవా జలాలను సందర్శించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



గుంతకల్లు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాయలసీమ రతనాల సీమగా మారిందని నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అన్నారు. ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు మండలం జి కొట్టాల గ్రామం మరియు పాత చెరువు గ్రామాలలో హంద్రీనీవా జలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ చివరి వరకు కుప్పం వరకు హంద్రీ నీవా జలాలను తీసుకెళ్లడం మనందరికీ తెలిసిన విషయమే అని కేవలం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆలోచించి హంద్రీ నివాజలాలతో రాయలసీమను రతనాల సీమగా మార్చడానికి ఆయన చేసిన కృషి ఎందరోకో ఆదర్శనీయమని ఈ సందర్భంగా రాయలసీమ అంటే రాళ్ళ సీమ కాదు రతనాలసీమని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైతులతో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు చేసిన మంచిని రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారకుడు జగన్మోహన్‌రెడ్డి... మండిపడ్డ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్



పత్తికొండ (చైతన్యరథం): రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. రాతన గ్రామంలో హంద్రీనీవా కాలువ ద్వారా 108 చెరువులు నింపే ప్రాజెక్టులో భాగంగా రాతన చెరువును కృష్ణా జలాలతో నింపిన సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్‌కుమార్, కర్నూలు జిల్లా గ్రంథాల చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు చెరువులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. ఇది ముమ్మాటికీ రాయలసీమకు జగన్ చేసిన ద్రోహమేనన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పు చేసి కప్పిపెట్టి, తమ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదన్నారు. 40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని సీఎం చంద్రబాబు చేసి చూపించారని ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ బాబు కొనియాడారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని అన్నారు. హంద్రనీవా ద్వారా కర్నూల్ నుండీ కుప్పం వరకూ సాగు నీరందించామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతిఎకరాకు నీరందించేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేని స్పష్టం చేశారు.

## రాయసీమలో నీటి కొరత లేదు

**ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వరరెడ్డి**



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ పరిధిలోని కొండమ్మ వాగు చెరువును ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వరరెడ్డి నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులో నీటి లభ్యత, సాగునీటి వినియోగం, సాగు కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాయలసీమలో నీటి కొరత ఉందని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదే తప్ప వాస్తవాలకు దూరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఉన్న కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు, లిఫ్ట్ సాగునీటి వ్యవస్థల ద్వారా రైతులకు సరిపడా సాగునీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పునఃప్రారంభించాల్సిందే అన్న వైసీపీ వాదన, ఇప్పటికే పనిచేస్తున్న పలు సాగునీటి ప్రాజెక్టులను విస్మరించడం తప్ప మరొకటి కాదన్నారు. గత వైసీపీ పాలనలో సాగునీటి పనులను నిలిపివేసి, తరువాత రాజకీయ లాభాల కోసం ఆందోళనలు చేశారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ, రూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను అమలు చేసి, పునరుద్ధరించి, రైతులకు నీటి భరోసా కల్పించిందని తెలిపారు. ఇది నినాదాల రాజకీయమా లేక క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నీటిమట్టాలు, సాగు భూములా అన్నది ప్రజలే గమనిస్తున్నారని అన్నారు. ఇది మాటల పోరాటం కాదు... ఇది కనిపిస్తున్న నీరు, సాగుతున్న పొలాలు, రైతుల నమ్మకం వర్సెస్ రాజకీయంగా సృష్టించిన కల్పిత సంక్షోభం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## వైసీపీ కృత్రిమ నీటి సంక్షోభాన్ని సృష్టిస్తోంది

**● రాయలసీమ ప్రాజెక్టులన్నీ నీటితో నిండుగా ఉన్నాయి... వైసీపీ దుష్ప్రచారాన్ని ఖండించిన టీడీపీ ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, గిత్త జయసూర్య**



నందికొట్కూరు (చైతన్యరథం) : రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చుట్టూ వైసీపీ విషపు ప్రచారం చేస్తుందని, నేడు రాయలసీమలో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి లభ్యత నిండుగా ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం కృత్రిమ నీటి సంక్షోభాన్ని సృష్టించే ప్రయత్నం ఏ విధంగా చేస్తుందో ప్రజలకు తెలుసునని అన్నారు. రాయలసీమ అంతటా నీటి లభ్యత, కొనసాగుతున్న నీటిపారుదల వినియోగం, వ్యవసాయ కార్యకలాపాలు మరియు రైతుల విశ్వాసాన్ని కళ్లకు కట్టినట్లు చూపించడం ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న విశ్వసనీయత మరింత బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మీడియా మాట్లాడుతూ... ప్రస్తుతం రాయలసీమలో నీటి కొరత లేదని, ప్రస్తుతం ఉన్న కాలువలు, జలాశయాలు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందుబాటులో ఉందన్నారు. నీరు అందించడానికి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పునఃప్రారంభించాలనే వాదన, కానీ ఇప్పటికే క్షేత్రస్థాయిలో నీటిని అందిస్తున్న అనేక ఇతర ప్రాజెక్టులను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నీరు అందేలా పని చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తమ హయంలో సాగునీటి పనులను నిలిపివేసి, ఇప్పుడు నిరసనలకు దిగగా, ప్రస్తుత మన కూటమి ప్రభుత్వం రూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను పూర్తి చేసి, పునరుద్ధరించి రైతులకు నీటి లభ్యతను హామీ ఇచ్చింది అన్నారు. ఇది నినాదాలకు, నిశ్శబ్దానికి మధ్య జరుగుతున్న పోరాటం కాదు... ఇది ప్రత్యక్షంగా కనిపిస్తున్న నీరు, పనిచేస్తున్న కాలువలు మరియు సాగులో ఉన్న పొలాలకు, రాజకీయంగా సృష్టించబడిన ఆందోళనకు మధ్య ఉన్న వ్యత్యాసం అన్నారు. పొలాలకు సాగునీరు అందుతోందని ధృవీకరించడానికి నాయకులు రైతులతో నేరుగా మాట్లాడాలి. వ్యవసాయ పనులు సాగుతున్నాయని మరియు వైకాపా నాయకులు ఆరోపణలు వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఉన్నాయని రైతుల సాక్ష్యాలు బలపరచాలి అన్నారు. నిరంతర నీటి సరఫరా మరియు సాగునీటి స్థిరత్వాన్ని గుర్తిస్తూ, నియోజకవర్గంలోని వృద్ధులు నాయకులను ఆశీర్వదించాలి. ఇది రాజకీయ ఆందోళనల కంటే పాలనపై నమ్మకాన్ని మరింత పెంచుతుంది ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కూటమి నాయకులు రైతులు నీటి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో ఏటా 8 వేల మంది మృతి... అందులో సగం ద్విచక్రవాహనదారులే

ఏ వైపు నుంచి ప్రమాదం పొంచి ఉందో, ఎప్పుడు ఎవరి ప్రాణం ఎలా పోతుందో అని ఎవరూ చెప్పలేని పరిస్థితి. బైక్‌పై రోడ్డెక్కిన మనిషి ఇంటికి వచ్చేదాక ఆ కుటుంబ సభ్యులకు అదో పెద్ద ఆందోళనే. రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్రవాహనదారులేనని సంబంధిత గణాంకాలు తెలుపుతున్నాయి. మితిమీరిన వేగం, హెల్మెట్ పెట్టుకోవాలన్న స్పృహ కూడా లేకపోవడమే శాపాలవుతున్నాయని నిపుణులు తెలుపుతున్నారు. ప్రాణం విలువ బంధాన్ని కోల్పోయిన ఆ కుటుంబానికి మాత్రమే తెలుస్తుంది. కాస్త జాగ్రత్తగా ఉందని ఏమరపాటు నిర్లక్ష్యం అంతులేని విషాదాన్ని నింపుతుంది. నిండు నూరేళ్ల జీవితాన్ని హరిస్తుంది. వారిని ప్రేమించే వారిని, వారిపై ఆధారపడ్డ వారిని సుడిగుండంలోకి నెట్టేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఏటా సగటున 8 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో 50 శాతం ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. తలకు బలమైన గాయాలవ్వడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. బైక్ నడిపేవాళ్లు, వెనక కూర్చొన్న వాళ్లు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినా, ప్రాణాలు నిలబడతాయని తెలిసినా ఇంకా చాలా మంది నిర్లక్ష్యంగానే ఉంటున్నట్లు, ఏమవుతుందిలే అన్న ధీమా వారి ప్రాణాలను బలిగొంటోంది. హెల్మెట్ ధరించకపోవటం వల్ల రాష్ట్రంలో ఏటా సగటున 2,500–3,000 ప్రాణాలు రోడ్డుపాలవుతున్నాయి.

# భారత్‌తో ట్రేడ్ డీల్‌కు గ్రీన్‌సిగ్నల్



- సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నాం
- మా వస్తువులపై సున్నా శాతం సుంకాలు..
- రష్యా చమురు నిలిపివేతకు అంగీకరించింది
- ప్రధాని మోదీతో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్

ఢిల్లీ: భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపే యడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటి దాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం (ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాలు తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తి మేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్ వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి ఎద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసం పన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నా' అని వివరించారు.

## ఈ శతాబ్దపు అతిపెద్ద డీల్: మోదీ

ఢిల్లీ: అమెరికా–భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 18 శాతానికి తగ్గాయి. ఈ విషయంలో దక్షిణాసియాలోని పొరుగు దేశాల కంటే మన దేశమే పైచేయి సాధించినట్లయింది. బంగ్లాదేశ్, శ్రీలంకపై టారిఫ్‌లు 20 శాతం కాగా.. పాకిస్థాన్‌పై 19 శాతం, చైనాపై 34 శాతం వరకు సుంకాలు ఉన్నాయి. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ హాస్యంగా వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని వెల్లడించారు. మరో వైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు.

## 140 కోట్ల మందికి మేలు చేసే డీల్

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ: భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం రైతుల నుంచి మత్స్యకారుల వరకూ దేశంలోని 140 కోట్ల మందికి ప్రయోజనకారిగా ఉంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం, ఆ విషయాన్ని ప్రధానమంత్రి మోదీ ధ్రువీకరించడం అనేక ప్రశ్నలకు తావిచ్చింది. దీంతో ఈ ట్రేడ్ డీల్‌కు సంబంధించిన కొన్ని వివరాలను మీడియోతో పీయూష్ గోయల్ పంచుకున్నారు. పార్లమెంటులో ఈ ట్రేడ్ డీల్ వివరాలను పంచుకోవాలని తాను అనుకున్నానని, అయితే లోక్‌సభలో ఈరోజు ఎంత రభస జరిగిందో అందరూ చూశారని అన్నారు. సభలో జరిగిన దానికి రాహుల్‌గాంధీని ఆయన తప్పుపట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే ఆముద్రిత పుస్తకం నుంచి విపక్ష నేత కొన్ని అంశాలను ప్రస్తావించేందుకు చేసిన ప్రయత్నమే ఈ రభసకు కారణమని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తనకున్న మైత్రీ సంబం ధాలను ఉపయోగించుకుని ఈ ప్రాంతంలోనే మనం పోటీ పడే అన్ని దేశాల కంటే బెస్ట్ డీల్‌ను ప్రధాన మంత్రి మోదీ కుదుర్చుకున్నారని తెలిపారు. 'ఎన్నో సవాళ్లు ఉన్నాయి. 50 శాతం టారిఫ్‌లను భారత్ ఎదుర్కొంది. రైతులు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతి దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డీల్ ఎప్పుడు కుదురుతుం దంటూ కొద్దిరోజుల క్రితం వరకూ విపక్షాలు మమల్ని అడుగుతూనే ఉన్నాయి. నెలల తరబడి ఈ డీల్ పొందలేక పోయాం. కానీ ప్రధాని తనకున్న మైత్రీ సంబంధాలను ఉపయోగించుకుని గొప్ప డీల్ కుదిర్చారు' అని గోయల్ వివరించారు.

**పండుగ చేసుకుంటారు..**

వ్యవసాయరంగం పరిరక్షణపై వ్యక్తమవుతున్న అనుమానాలపై మాట్లాడుతూ వాటికి ఎలాంటి చెడు జరగదని చెప్పారు. సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే మత్స్యకారులు ఈ డీల్ తర్వాత పండుగ చేసుకుంటారని, భారత ఉజ్వల భవిష్యత్తుకు ఈ డీల్ సంకేతమని చెప్పారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, టెక్స్‌టైల్స్, మెరైన్ గూడ్స్, జెమ్స్, జ్యూయెలరీ రంగాలకు చాలా ప్రయోజనాలు చేకురుతాయని వివరించారు.


## అలా అయితే దేశం నుంచి వెళ్లిపోండి..

- మెటా ప్రతినిధులకు సుప్రీంకోర్టు వార్నింగ్..

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్‌పై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసింది. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు వాట్సాప్ మాతృసంస్థ మెటాకు మంగళవారం సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. 'మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించం' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు. కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

## విపక్ష ఎంపీలపై ప్యానెల్ స్పీకర్ ఆగ్రహం

ఢిల్లీ: లోక్‌సభ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. విపక్ష ఎంపీ ఒకరు ప్యానెల్ స్పీకర్‌ను ఉద్దేశించి 'యార్' అని సంబోధించారు. ఇలా మాట్లాడటంపై ప్యానెల్ స్పీకర్ టి.కృష్ణప్రసాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విపక్ష సభ్యులు చేసిన యార్ అనే కామెంట్‌పై స్పందిస్తూ 'ఇప్పుడు మీరు ఏం అన్నారు? ఈ యార్ ఏంటి? ఇది పార్లమెంట్. సభా మర్యాదను అవమానించినట్లే. వెంటనే మీ మాటలు వెనక్కి తీసుకోండి' అని మందలించారు. టీడీపీ ఎంపీ అయిన ఆయన లోక్‌సభలో ప్యానెల్ ఆఫ్ ఛైర్‌పర్స న్స్‌లో ఒకరు.



చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలను మంగళవారం పార్లమెంట్ సమా వేశంలో విపక్షనేత రాహుల్‌గాంధీ ప్రస్తావిం చారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీల సభ్యులు స్పీకర్ కుర్చీ వైపు పేపర్లు చించి విసిరారు. ఈ సెషన్ మొత్తానికి ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేస్తూ స్పీకర్ చర్యలు తీసుకున్నారు. వారి సస్పెన్షన్ కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టే సమయంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు మాణిక్కం ఠాగూర్, గుర్జీత్ సింగ్ ఔజ్లా, అమరీందర్ సింగ్ రాజా, కిరణ్ కుమార్‌రెడ్డి, హిబీ ఈడెన్, డీన్ కురియ కోస్, ప్రశాంత్ పడోలేతోపాటు సీపీఎమ్‌కు చెందిన ఎస్.వెంకటేశన్‌ను లోక్‌సభ స్పీకర్ సస్పెండ్ చేశారు. అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.

## 8 మంది ఎంపీల సస్పెన్షన్..

ఢిల్లీ: లోక్‌సభలో తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. స్పీకర్ ఓం బిర్లాపై వైపుగా కాగితాలను విసిరినందుకు వారిపై సస్పెన్షన్ వేటు పడింది. కాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు మాణిక్కం ఠాగూర్ (తమిళనాడు ఎంపీ), గుర్జీత్ సింగ్ ఔజ్లా (పంజాబ్), అమరీందర్ సింగ్ రాజా(పంజాబ్), కిరణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ), హిబీ ఈడెన్ (కేరళ), డీన్ కురియకోస్ (కేరళ), ప్రశాంత్ పడోలే (మహారాష్ట్ర)తో పాటు సీపీఎమ్‌కు చెందిన ఎస్.వెంకటేశన్ (తమిళనాడు)ను మిగిలిన బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకూడదంటూ సస్పెండ్ చేశారు.

## మణిపూర్ సీఎంగా ఖేమ్‌చంద్‌సింగ్

న్యూఢిల్లీ: మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్‌సింగ్(62) పగ్గాలు చేపట్టనున్నారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలల పాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమమైంది.

## హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

- మంత్రికి తప్పిన ప్రమాదం

ముంబై: మహారాష్ట్ర బీజేపీ నేత, పర్యావరణ శాఖ మంత్రి పంకజ ముండేకు హెలి కాప్టర్ ప్రమాదం తప్పింది. మంగళవారం ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ విమానం టేకాఫ్‌ను నిలిపివేశారు. దీంతో మంత్రితోపాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం శంభాజీ నగర్ నుంచి లాతూరుకు మంత్రి పంకజ ముండే హెలికాప్టర్‌లో బయలుదేరారు. అయితే టేకాఫ్ దశలోనే సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించారు. దీంతో లాతూర్ పర్యటనను మంత్రి వాయిదా వేసుకున్నారు. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో తాజా ఘటన మరోసారి రాజకీయ నేతలను ఉలిక్కిపడేలా చేసిందని చెబుతున్నారు.

# ఆ ఒప్పందం మాకు తెలియదు

- చమురు కొనుగోళ్ల నిలిపేస్తామని మాతో చెప్పలేదు
- భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై రష్యా స్పందన

వాషింగ్టన్-న్యూఢిల్లీ మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరిందంటూ ట్రంప్ తన 'ట్రూత్'లో పోస్ట్ చేశారు. రష్యన్ చమురు కొనుగోళ్లను ఆపడానికి, అమెరికా, వెనెజువెలా నుంచి కొనుగోలు చేయడానికి భారత్ అంగీకరించినట్టు ట్రంప్ ప్రకటించారు. దీనిపై మోదీ వెంటనే స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచి 18 శాతమే అమెరికా సుంకాలు అమలవుతాయని, ఇది సంతోషక రమని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసే విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందంటూ ట్రంప్ చేసిన ప్రకట నపై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడారు. ఈ విషయంలో న్యూఢిల్లీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని చెప్పారు. భారత్‌తో తమకు విలువైన సంబంధాలు ఉన్నాయని, ఇరుదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగ్యస్వామ్యం కొనసాగుతుందని చెప్పారు. 'అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను



మేము గౌరవిస్తున్నాం. అయి తే రష్యా-ఇండియా మధ్య కీలక రంగాల్లో అత్యంత లోతైన, విస్తృతమైన సహకారం కూడా ఏమాత్రం తక్కువ కాదు. ఇది మాకు అత్యంత ముఖ్యం కూడా. ఢిల్లీతో మా ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తృత పరుచుకోవాలన్నదే మా అభిమ తం' అని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం 2022లో ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి డిస్కౌంట్‌తో ముడి చమురును కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్ కీలకంగా ఉంది. ఇది పశ్చిమ దేశాలకు కన్నెర్ర అవుతోంది.

# ట్రేడ్ డీల్ వెనుక సెర్గియో గోర్

- ట్రంప్‌నకు వీర విధేయుడు..భారత్‌లో రాయబారి

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలను 18 శాతానికి తగ్గాయి. అయితే భారత్ విషయంలో సుంకాలను తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం వెనుక ఓ వ్యక్తి కీలకంగా మారారు. ఆయనే భారత్‌లోని అమెరికా రాయబారి గా పని చేస్తున్న సెర్గియో గోర్. ఇరుదేశాల మధ్య బలమైన స్నేహం వల్లే ఈ ఒప్పందానికి అంగీకారం లభించిందని ఆయన జాతీయ మీడియాతో మాట్లా డుతూ వ్యాఖ్యానించారు. సెర్గియో గోర్ ట్రంప్‌కు వీర విధేయుడుగా ఉన్నారు. అత్యంత వివాదా స్పదమైన వ్యక్తుల్లో సెర్గియో గోర్ ఒకరు. గోర్ నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ ట్రంప్ మాత్రం 'నా అజెండాను అమలుచేయడానికి నేను నమ్మిన వ్యక్తి నాకు కావాలి. ఆ విషయంలో సెర్గియో గొప్ప రాయబారి అవుతాడు' అని ప్రశంసల వర్షం కురిపించారు. భారత్‌కు రాయబారిగా నియమితులు కాకముందు వైట్‌హౌస్‌లో పర్సనల్ డైరెక్టర్‌గా గోర్ పనిచేశారు. ట్రంప్ రాజకీయ అజెండాకు తగ్గట్టుగా గోర్ విధులు నిర్వహించారు. ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీల మధ్య స్నేహబంధం నిజమైం దేనని ఇటీవల మీడియా ముందు గోర్ ప్రస్తావించారు. గోర్ తల్లిదండ్రులు రష్యా మూలాలు ఉన్నవారు. వారి కుటుంబం 1990ల్లో అమెరికాకు వలస వచ్చింది. అమె రికాకు వచ్చిన కొంతకాలానికే గోర్‌కు పౌరసత్వం లభించింది. 2008లో పొలిటికల్ సైన్స్, అంతర్జాతీయ వ్యవహారాల్లో గోర్ పట్టా పొందారు. తొలినుంచి రిపబ్లికన్ పార్టీతో ఆయన సంబంధాలు కొనసాగించారు. ఈ క్రమంలోనే రిపబ్లికన్ నేషనల్ కమిటీకి కమ్యూనికేషన్ అండ్ రీసెర్చ్ అనలిస్ట్‌గా పనిచేశారు. 2020లో ట్రంప్ ప్రభుత్వంలో విక్టరీ ఫైనాన్స్ కమిటీకి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా బాధ్యతలు స్వీకరించి..అందరి దృష్టిని ఆకర్షించారు. తర్వాత ఆయన ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడిగా మారిపోయారు. 'మేయర్ ఆఫ్ మార్-ఎ-లాగో'గా గోర్ పేరు సంపాదించుకు న్నారు. మార్-ఎ-లాగో అనేది ఫ్లోరిడాలోని డొనాల్డ్ ట్రంప్ రిసార్ట్ పేరు.



# ఫ్రాన్స్‌లోని ఎక్స్ కార్యాలయాల్లో సోదాలు

ఫ్రాన్స్‌లోని పలు ఎక్స్ కార్యాలయాల్లో మంగళవారం అధికారులు సోదాలు నిర్వహిం చారు. ఆల్గోరిథమ్‌లో మార్పులు, పిల్లల అసభ్య చిత్రాలు, డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి ఆరోపణలపై దర్యాప్తులో భాగంగా అధికారులు ఎక్స్‌కు చెందిన పలు కార్యాల యాల్లో సోదాలు చేశారు. గతేడాది జనవరిలోనే పారిస్ ప్రాసిక్యూషన్ సైబర్ క్రైమ్ విభాగం ఎలాన్ మస్క్ సారథ్యంలోని ఎక్స్ సంస్థపై దర్యాప్తు ప్రారంభించింది. ఆల్గోరిథమ్ లోని మార్పులు కారణంగా ఎక్స్‌లో డేటా ప్రాసెసింగ్ సిస్టమ్‌లో పక్షపాత ధోరణి చూపిందని ఫ్రాన్స్ పార్లమెంటు సభ్యుడు ఒకరు ఆరోపించా



రు. చిన్నారుల అసభ్య చిత్రాలు, డీప్ ఫేక్ వీడియోల వ్యాప్తి సంబంధిత ఆరోపణలూ వచ్చా యి. దీంతో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు ప్రాసిక్యూటర్ కార్యాలయం రంగంలోకి దిగింది.

ఇక 2023-25 మధ్య కాలంలో ఎక్స్‌కు సీఈఓగా ఉన్న లిండా యాకరినోను, ఎలాన్ మస్క్‌ను ప్రశ్నించేందుకు అనుమతి కోసం ప్రాసిక్యూటర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 20న వారిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు అంత ర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కాగా, ఎక్స్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తు న్నామని పారిస్ ప్రాసిక్యూటర్స్ కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ప్రస్తుత దర్యాప్తు నిర్మాణాత్మక ధోరణిలో సాగుతోందని తెలిపింది. ఎక్స్ కార్యకలాపాలు ఫ్రాన్స్ చట్టాలకు అనుగుణం గా ఉండాలన్నదే తమ అభిమతమని పేర్కొంది.

# హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్ల షెడ్యూల్ ఇదే

- మార్చి 4 నుంచి 19 వరకు గడువు
- రిజిస్ట్రేషన్‌కు 215 డాలర్లు
- ఎంపికైతే లక్ష డాలర్లు చెల్లించాల్సిందే

వాషింగ్టన్: అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం 2027 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ల షెడ్యూల్‌ను శనివారం ప్రకటించింది. ఈ వీసా కోటా కింద రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మార్చి 4న ప్రారంభమవుతుందని, 19తో ముగుస్తుం దని పేర్కొంది. దరఖాస్తుదారు యూఎస్‌సీఐఎస్ ఆన్‌లైన్ ఖాతాలో రిజిస్టర్ చేసుకుని 215 డాలర్లు సుమారు రూ.18,000 ప్రాథమిక రుసుము కింద చెల్లించాలి. 19వ తేదీ




గడువు ముగిసిన తరువాత మార్చి 31 నాటికి ఎంపికైన వారికి ఈ మెయిల్స్ ద్వారా తెలియ జేస్తారు. ఈ వీసా కోసం తప్పనిసరిగా యూఎస్ సీఐఎస్ ఆన్‌లైన్ ఖాతా ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఖాతా లేని కంపెనీలు తప్పనిసరిగా అక్కౌంట్‌ను తెరవాల్సి ఉంటుంది. దరఖాస్తులను ముందుగానే పూర్తి చేసి ఉంచుకోవచ్చు. అయితే రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రం మార్చి 4 నుంచి మాత్రమే చేయాలి. 'కొత్త నిబంధనల ప్రకారం అత్యధిక నైపుణ్యం కలిగిన, ఎక్కువ జీతం తీసుకునే వారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు. దీనివల్ల అమెరికా పౌరుల ఉద్యోగిత హక్కుకు రక్షణ ఉంటుంది' అని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది. మొదటి దశలో ఎంపికయిన వారికి హెచ్-1బీ పిటిషన్ దాఖలు చేసేటప్పుడు అర్హత ఉన్న కంపెనీలు లక్ష డాలర్లు సుమారు రూ.84 లక్షలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుంది.

## ఆస్ట్రేలియాలో గాంధీ విగ్రహం చోరీ

ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరం మెల్‌బోర్న్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 420 కిలోల బరువైన మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని దొంగలు ఎత్తికెళ్లిపోయారు. మెల్‌బోర్న్ సబర్బ్ రోవిల్‌లోని ఆస్ట్రేలియన్ ఇండియన్ కమ్యూనిటీ సెంటర్ బయట ఉన్న మహాత్ముడి విగ్రహాన్ని చోరీ చేశారు. గాంధీ విగ్రహాన్ని ముసుగులు ధరించి తెల్ల వ్యాన్‌లో వచ్చిన ముగ్గురు దుండగులు కాళ్ల వరకు కత్తిరించి తీసుకుపోయారు. ఈ ఘటన జనవరి 12న రాత్రి 12:50 గంటల సమయంలో జరిగింది. ముసుగులు ధరించిన ముగ్గురు గుర్తుతెలియని దుండగులు కటింగ్ మెషిన్ ఉపయోగించి విగ్రహాన్ని పాదాల వద్ద కత్తిరిం చారు. ఈ విగ్రహం ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ న్యూఢిల్లీ నుంచి బహుమతిగా వచ్చింది. 2021 నవంబర్ 12న అప్పటి ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్ చేత ఈ విగ్రహం ఆవిష్కరించబడింది. ఈ కేసును విక్టోరియా పోలీస్ నాక్స్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ దర్యాప్తు చేస్తోంది.




# పాక్‌లో రక్తపుటేరులు

- బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఆత్మాహుతి దాడులు
- 200 మంది పాక్ సైనికులు, పోలీసుల హతం
- 177 మంది తిరుగుబాటుదారులను చంపాం: పాక్

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో రక్తపుటేరులు పారుతు న్నాయి. దేశంలోని అతిపెద్ద ప్రావిన్స్ అయిన బలోచి స్థాన్‌లో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కి, పాకిస్థాన్ సైన్యానికి మధ్య గత శుక్రవారం నుంచి జరుగుతున్న భీకర పోరాటంలో వందల మంది ప్రాణాలు కోల్పోయి నట్లు తెలుస్తోంది. బలోచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బీఎల్ఏ.. ఏకకాలంలో దాదాపు ఐదు జిల్లా ల్లో 'హేరోఫ్-2 పేరుతో భీకర దాడులు చేసింది. తమ దాడిలో 200 మంది పాక్ సైనికులు, పోలీసులు, పారామిలిటరీ సైనికులు చనిపోయినట్లు బీఎల్ఏ ప్రతినిధి జీయంద్ బలోచ్ సోమవారం ప్రకటించారు. గ్వాదర్‌లో సైనిక, పోలీస్ క్యాంపులపై విరుచుకుపడి తీవ్ర నష్టం కలిగించిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్ల ఫొటోలను విడుదల చేశారు. వారు హవా బలోచ్, ఆసీఫా మెంగల్ అని తెలిపారు. మరోవైపు బీఎల్ఏ దాడులను తిప్పికొట్టినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రక టించింది. తమ బలగాల దాడిలో ఆదివారం నాటికి 177 మంది తిరుగుబాటుదారులు చనిపోయిన ట్లు తెలిపింది. బీఎల్ఏను భారతదేశమే హింసకు ప్రేరేపిస్తోందని ఆరోపించింది. ఈ ఆరోపణలను భార త ప్రభుత్వం ఖండించింది. తన అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు భారత్‌పై నిరాధార ఆరోపణలు చేయటం పాకిస్థాన్‌కు అలవా టేనని విదేశాంగ శాఖ విమర్శించింది. కాగా ఇద్దరు మహిళలతో పాటు 11 మంది తమ ఆత్మాహుతి బాంబర్లు పాక్ సైన్యంపై దాడి చేసినట్లు బీఎల్ఏ ప్రకటించింది. మహిళా ఫిదాయీ హవా బలోచ్ ఆత్మాహుతి దాడికి ముందు పాక్ సైనికు లతో పోరాడుతూ మాట్లాడిన వీడియోను విడుదల చేసింది. మొబైల్‌లో చిత్రీకరించిన ఆ వీడియోలో పాక్ సైనికులు తమను ఎదుర్కోలేక తోక ముడిచారని ఆమె నవ్వుతూ చెప్పటం కనిపిస్తోంది.

**పాక్ సైనికులపై తూటాల వర్షం..**

**బలోచ్ యువతి వీరత్వం**

పాక్ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా బలోచి స్థాన్‌లోని బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పోరాటం చేస్తోంది. తాజాగా మహిళా ఆత్మాహుతి బాంబర్లను కూడా రంగంలోకి దింపింది. ఇటీవల పలు చోట్ల ఏక కాలంలో బీఎల్ఏ మహిళలు ఆత్మాహుతి దాడులు



చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఏ హవా బలోచ్ అనే యోధురాలి వీడియోను షేర్ చేసింది. ఆపరేషన్ హెరాఫ్ పేరిట బీఎల్ఏ గ్వదార్ ప్రాంతంలో ఈ దాడు లు చేసింది. ఇందులో పాల్గొన్న హవా బలోచ్ పాక్ దళాలపై తూటాల వర్షం కురిపిం చారు. మరణానికి ముందు ఆమె పంపిన చివరి సందేశం ఇదేనని బీఎల్ఏ వీడియోలో పేర్కొంది. వీడియోలో హవా బలోచ్ పాక్ సైనికులకు చుక్కలు చూపించారు. తమతో పోరాడే ధైర్యం వారికి లేదన్నారు. యుద్ధాన్ని ఎంజాయ్ చేస్తు న్నానని చెప్పుకొచ్చారు. బలోచ్ ప్రజలందరూ ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శత్రువుల రాక కోసం ఎదురు చూస్తున్నా ఒక్కరు కూడా కానరావట్లేదని పాక్‌ను ఎద్దేవా చేశారు. తమ ధాటికి కకావి కలమైన పాక్ సైనికుల రోదనలు తమకు వినిపిస్తున్నాయని అన్నా రు. తమను ఎదుర్కొనే సామర్థ్యం వారికి లేనేలేదని చెప్పారు. చిల్లర డబ్బుల కోసం శత్రువు లకు వంతపాడే వారు తమ మధ్య ఉన్నారని కూడా విచారం వ్యక్తం చేశారు. తమ ఫైటర్లు ఎందరో పాక్ దళాలపై ఆత్మాహుతి దాడులతో ప్రాణత్యాగం చేశారని అన్నారు. వీడియో చివర్లో రక్తసిక్తమైన ఆమె మృతదేహం కనిపించింది. మీడియా కథనాల ప్రకా రం, హవా బలోచ్ జెన్ జీ తరానికి చెందిన యువతి. ఆమె తండ్రి కూడా బీఎల్ఏలో సైనికుడే. 2021 నాటి పాక్ దాడుల్లో కన్నుమూశాడు. బీఎల్ఏలో చేరక ముందు ఆమె బాల్యం అందరి చిన్నారులాగానే గడిచిం ది. ఆ తరువాత బీఎల్ఏ వైపు ఆకర్షితురాలైంది. పాక్ ప్రావిన్స్ అయిన బలోచిస్థాన్ ఎంతో కాలంగా స్వాతంత్ర్యం కోరుకుంటోంది. పాక్ పాలకులు తమ ప్రాంత వనరులను దోచుకుంటూ తమను అణచి వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక పాక్ అణచివేతకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసేం దుకు బీఎల్ఏ ఉనికిలోకి వచ్చింది.

చైతన్య రథం సినిమా
బుధవారం 4 ఫిబ్రవరి 2026 VIII

# క్రేజీ కాంబోలో దిల్ రాజు సినిమా?

ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్రేజీ కాంబో సెట్ చేసినట్లు తెలుస్తోంది. గత ఏడాది మార్చి 20న దిల్ రాజు ఓ క్రేజీ అనౌన్స్ మెంట్ చేశారు. 'మార్కో' మళయాళ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న హనీఫ్ అదేని దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్సిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తారని, శిరీష్ దీనికి ప్రెజెంటర్ గా ఉంటారని, ఇదో మల్టీస్టారర్ మూవీ అని అప్పట్లో చెప్పారు. గురు ఫిల్మ్స్‌కు చెందిన సునీత తాటి ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉండబోతున్నారని అన్నారు. అయితే దాదాపు ఏడాది గడిచినా ఆ సినిమాకు సంబంధించిన అప్ డేట్స్ ఏమీ రాలేదు. కాకపోతే ఇప్పుడు ఆ వార్త మరోసారి వెలుగులోకి వచ్చింది.

తాజాగా ఇప్పుడో సరికొత్త సమాచారం ఫిల్మ్ నగర్ లో చక్కర్లు కొడుతోంది. దిల్ రాజు 'మార్కో' దర్శకుడు హనీఫ్ అదేని తో తీయబోతున్న సినిమాలో హీరోగా నందమూరి బాలకృష్ణ నటిస్తారని తెలుస్తోంది. కారణాలు ఏవైనా బాలకృష్ణ,





దిల్ రాజు కాంబినేషన్ లో ఇంతవరకూ ఏ సినిమా రాలేదు. దాంతో కొన్నేళ్ళుగా బాలకృష్ణతో సినిమా నిర్మించాలని దిల్ రాజు అనుకుంటున్నారు. ఒకసారి ఆ కాంబోలో సినిమా అంటూ వస్తే... అది ఇద్దరి కెరీర్లోనూ మైలురాయిగా నిలిచేది కావాలి. అందుకే దిల్ రాజు ఇంతకాలం ఓపిక పట్టారని తెలుస్తోంది.

మలయాళ చిత్రం 'మార్కో'లో విపరీతమైన హింస ఉన్నా... హనీఫ్ మేకింగ్ ను అంతా మెచ్చుకున్నారు, అది దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 'మార్కో' మలయాళంలోనే కాకుండా ఆ తర్వాత వివిధ భాషల్లో డబ్ అయ్యి పలు రాష్ట్రాలలో మంచి విజయాన్నే అందుకుంది. బాలకృష్ణకు సరిపడే యాక్షన్ డ్రామాను హనీఫ్ తయారు చేసుకున్నాడని, అందుకే దిల్ రాజు ఈ సినిమా నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని అంటున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ దర్శకుడు మలినేని గోపీచంద్ తో తన 111వ సినిమా చేయబోతున్నాడు. దాని తర్వాత 'దిల్' రాజు మూవీ పట్టాలెక్కుతుందేమో చూడాలి.



# నాని పక్కన పూజా

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ప్యారడైజ్' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానుంది. తదుపరి నాని సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. పూర్తిగా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. దీనికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారైనట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది రెండో భాగంలో మొదలుకానుంది. ప్రస్తుతం చిత్ర బృందం నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంపికలో నిమగ్నమై ఉంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి నో వార్త నెట్టింట వైరల్ అవుతోంది.

ఈ సినిమాలో నాని సరసన పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో రానుందని తెలిసింది. ప్రస్తుతం నాని ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉండటం వల్ల సుజీత్ స్క్రిప్ట్ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇందులో మలయాళస్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేక ఆకర్షణ. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది.

## నాలుగేళ్ల విరామంతో రిఫ్రెష్ అయ్యా..



విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ చెప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు. నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్ళు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది.. అని మాధవన్ చెప్పారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల 'ధురంధర్' లో కనిపించి ఆకట్టుకున్న మాధవన్.. ఆ సినిమా షూటింగ్ లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు.

## దెబ్బకొట్టి తీరతాం..

ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. 'ధురంధర్:ది రివెంజ్' పేరుతో మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది కొత్త భారతదేశం.. సరిహద్దులు దాటి చొచ్చుకువచ్చి దెబ్బకొట్టి తీరుతుంది.. అంటూ రణ్‌వీర్ సింగ్ రివెంజ్ డైలాగుతో అదరగొట్టారు.

# 'డెకాయిట్' వాయిదా?

అడివి శేష్ 'డెకాయిట్' సినిమా వాయిదా పడినట్లు తెలుస్తోంది. అడివి శేష్ హీరోగా షానెయిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది. ఈ మూవీలో శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఇప్పటికే డెకాయిట్ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు హైప్ కూడా పెంచేశాయి. ముందు అనుకున్న ప్రకారం డెకాయిట్ గతేడాది క్రిస్మస్ కే రావాల్సింది. కానీ, మొదట హీరోయిన్ గా నటించిన శ్రుతి తప్పుకోవడం, ఆ సీన్స్ ని మళ్ళీ మృణాల్ తో చేయించడంతో లేట్ అయ్యింది. అంతా ఓకే అనుకోని షూటింగ్ మొదలుపెట్టిన కొన్నిరోజులకే శేష్ కి సెట్ లో ప్రమాదం జరగడం, విశ్రాంతి తీసుకోవడంతో షూటింగ్ పూర్తి కాలేదు. దీంతో క్రిస్మస్ నుంచి సమ్మర్ కి వాయిదా వేశారు. మార్చి 19 న పక్కాగా వస్తామని శేష్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు ఆ డేట్ నుంచి కూడా డెకాయిట్




తప్పుకున్నట్లు తెలుస్తోంది. దానికి కారణం మార్చి 19 నే పాన్ ఇండియా సినిమా 'ధురంధర్ 2' రిలీజ్ కానుంది. గతేడాది రిలీజ్ అయిన ధురంధర్ పార్ట్ 1 భారీ విజయాన్ని అందుకుంది. సెకండ్ పార్ట్ పై కూడా అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. ఇదే కాకుండా అదే రోజున యష్ 'టాక్సిక్' కూడా రానుంది. మొదట 'టాక్సిక్' కూడా వాయిదా పడుతుందేమో అనుకున్నారు. కానీ, అనుకున్న సమయానికే యష్ వస్తున్నట్లు సమాచారం. ఇక ఈ రెండు పెద్ద సినిమాల మధ్య నలిగిపోవడం ఎందుకని, డెకాయిట్ పక్కకి జరిగినట్లు టాక్. మార్చి 19 పోతే ఇంకెప్పుడు డెకాయిట్ వస్తోంది అంటే ఏప్రిల్ 10 న వచ్చే అవకాశం ఉంది అని అంటున్నారు. త్వరలోనే మేకర్స్ ఈ డేట్ ను అధికారికంగా అనౌన్స్ చేయనున్నారని టాక్. ఇక ఈ విషయం తెలియడంతో శేష్ మంచి నిర్ణయమే తీసుకున్నాడని అంటున్నారు. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాలి.

## పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయితీకి సూపర్‌స్టార్ రజనీ కానుక

తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు. తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడిన రజనీకాంత్ ఆమెకు ఒక బంగారపు గొలుసును కానుకగా ఇచ్చారు.

ఇక పద్మకు భారత తపాలా శాఖ ఇటీవల అరుదైన గౌరవాన్ని అందించింది. ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా అందించారు. ఆమెను అభినందిస్తూ తమిళనాడు ప్రభుత్వం తరఫున రూ. లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించిన సంగతి తెలిసిందే.

